



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 1 సంచిక : 195 పేజీలు : 8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) పచురణ : తాడేపల్లిగూడెం మంగళవారం 26 మే 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 195 PAGES : 8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : THADEPALLI GUDEM TUE 26 MAY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form : Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa,,SPSR Nellore, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur




## పోక్సో కేసులో దోషికి రెండు మరణ-శిక్షలు విధిస్తూ కోర్టు తీర్పు

- తమిళనాడులో కీలక తీర్పు వెలువరించిన పోక్సో కోర్టు
- విద్యార్థినిపై అత్యాచారం, అతి దారుణంగా హత్య
- అరుదైన కేసుగా పేర్కొన్న పోక్సో కోర్టు

పెన్ పవర్ డెస్క్:తమిళనాడులో 12వ తరగతి విద్యార్థిని హత్యా చారం కేసులో దోషికి రెండు మరణశిక్షలను విధిస్తూ పోక్సో కోర్టు కీలక తీర్పును వెలువరించింది. విలాతికుళం ప్రాంతానికి చెందిన ఓ విద్యార్థినిపై ధర్మ మునీశ్వరన్ అనే వ్యక్తి అత్యాచారం

- మిగతా 2లో

## గొడ్డలి పార్టీకి గత ఎన్నికల్లో ప్రజలు సరైన బుద్ధి చెప్పారు



- కమీషన్ల కోసం జగన్ ప్రభుత్వం పారిశ్రామికవేత్తలను వేధించిందన్న అచ్చెన్నాయుడు
- నాకెంత.. నీకెంత అంటూ దోచుకున్నారని విమర్శ
- కూటమి ప్రభుత్వంలో రూ. 23 లక్షల పెట్టుబడులు వచ్చాయని వెల్లడి

పెన్ పవర్ డెస్క్:గత జగన్ ప్రభుత్వం కమీషన్ల కోసం పారిశ్రామికవేత్తలను వేధించి, రాష్ట్ర అభివృద్ధిని పాతాళానికి తొక్కేసిందని మంత్రి అచ్చెన్నాయుడు ఆరోపించారు. శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గం చీపుర్లపాడులో రూ.10.51 కోట్లతో నిర్మించనున్న ఎంఎస్ఎంఈ పార్కుకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... అధికారంలో ఉండగా

- మిగతా 2లో

## గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై పవన్ కల్యాణ్ అసంతృప్తి



- గోదావరి పుష్కరాలపై రాజమండ్రిలో పవన్ సమీక్ష
- రూ. 8,600 కోట్ల పనులకు డీపీఆర్‌లు సిద్ధం కాకపోవడంపై అసహనం
- వాస్తవ పరిస్థితులు ఎలా ఉన్నాయో ముఖ్యమంత్రికి వివరించాలని ఆదేశం

పెన్ పవర్ డెస్క్:రాజమండ్రి కార్పొరేషన్ కార్యాలయంలో నిర్వహించిన 2027 గోదావరి పుష్కరాల సన్నద్ధత సమీక్షా సమావేశంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అధికారుల పనితీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సుమారు 10 కోట్ల మంది భక్తులు వచ్చే ఈ మహత్తర

- మిగతా 2లో



## పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలపై స్పందించిన మల్లికార్జున ఖర్గే

- దేశంలో ఇంధన ధరల భారం రోజురోజుకూ పెరుగుతోందన్న ఖర్గే
- రోజువారీ దోపిడీ వల్ల ఎవరు బాగుపడుతున్నారని ప్రశ్న
- సామాన్యుల పొదుపును తగలబెట్టడానికి ప్రభుత్వం పెట్రోల్ జల్లుతోందని విమర్శ

- మిగతా 2లో



## ఇంధన ధరల పెంపు.. ట్యాక్స్ తగ్గిస్తే రూ.1 లక్ష కోట్ల నష్టం:

- పన్నులు తగ్గిస్తే లక్ష కోట్ల నష్టమన్న నిర్మల
- ‘3-ఎఫ్’ అంశాలపై కేంద్రం ప్రత్యేక నిఘా
- దేశ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉందన్న మంత్రి
- భయాందోళనలు సృష్టించొద్దంటూ రాహుల్ గాంధీకి పరోక్ష కౌంటర్

పెన్ పవర్ డెస్క్:దేశంలో ఇంధన ధరలు మరోసారి పెరగడంపై కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ సోమవారం స్పందించారు. పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాలను తగ్గిస్తే ప్రభుత్వం దాదాపు రూ.లక్ష కోట్ల ఆదాయం నష్టపోతుందని వెల్లడిం చారు. పశ్చిమాసియా సంక్షోభం కారణంగా అంతర్జాతీయంగా సవాళ్లు ఎదురవుతున్నప్పటికీ దేశ ఆర్థిక వ్యవస్థ పటిష్ఠంగా ఉందన్నారు. కొందరు

- మిగతా 2లో

## చిప్ నుంచి షిప్ వరకు... ఏపీని జెట్ స్పీడ్ తో అభివృద్ధి చేస్తాం



- టెక్నాలజీతో ఏపీని వేగంగా ముందుకు తీసుకెళతామన్న సీఎం చంద్రబాబు
- అమరావతిని క్వాంటం వ్యాలీగా తీర్చిదిద్దుతామని ప్రకటన
- ప్రతి నియోజకవర్గంలో ఒక ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటుకు నిర్ణయం
- 23 నెలల్లో రాష్ట్రానికి రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చామని వెల్లడి
- చిప్ నుంచి షిప్ వరకు తయారీపై దృష్టి సారించామని స్పష్టం

- మిగతా 2లో

## కూకట్‌పల్లి బీఆర్ఎస్ సమావేశంలో పాల్గొన్న కేటీఆర్.. పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం

- ఎస్ఐఆర్ పై ప్రత్యేక ప్రజెంటేషన్ ఇచ్చిన కేటీఆర్
- డూప్లికేట్ ఇట్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక
- బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే నగరంలో 24 గంటల పాటు తాగునీరు ఇస్తామని హామీ

పెన్ పవర్ డెస్క్:కూకట్‌పల్లి నియోజకవర్గంలో నిర్వహించిన బీఆర్ఎస్ జనరల్ బాడీ సమావేశంలో ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. పార్టీ నేతలు, కార్యకర్తలకు ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై ప్రత్యేక ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

- మిగతా 2లో






## ఎడిటర్ వ్యూ

## చిప్ నుంచి షిప్ వరకు...

## ఏపీని జెట్ స్పీడ్ తో అభివృద్ధి చేస్తాం

టెక్నాలజీని అనుసంధానం చేసుకుని ఆంధ్రప్రదేశ్‌ను జెట్ స్పీడ్‌తో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళతామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. మెటా, అమెజాన్, జోహో వంటి ప్రపంచ ప్రఖ్యాత సంస్థలతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చుకుందని, యువతకు అపార అవకాశాలు సృష్టిస్తామని ఆయన భరోసా ఇచ్చారు. సోమవారం విజయవాడలో జరిగిన 'ఎంఎస్‌ఎంఈ గ్రోత్ సమ్మిట్ 2026'లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, రాష్ట్ర భవిష్యత్తు నాలెడ్జ్ ఎకానమీపై ఆధారపడి ఉందని, దీన్ని అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. అమరావతిని 'క్వాంటం వ్యాలీ'గా మారుస్తామని, క్వాంటం కంప్యూటింగ్ పరికరాల ఉత్పత్తిని కూడా ఇక్కడే చేపట్టేలా చర్యలు తీసుకుంటున్నామని ప్రకటించారు. యువత, విద్యాసంస్థలు ఈ నూతన టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జెన్ జీ, జెన్ ఆల్ఫా, టీనేజర్ల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం విధానాలు రూపొందిస్తుందని తెలిపారు. రాష్ట్రాన్ని మూడు రీజియన్లుగా అభివృద్ధి చేస్తున్నామని, విశాఖపట్నాన్ని ప్రపంచానికే డేటా సెంటర్‌గా తీర్చిదిద్దుతున్నామని చంద్రబాబు వివరించారు. స్టీల్, అల్యూమినియం, రేర్ ఎర్త్ మినరల్స్ వంటి కీలక పరిశ్రమలు రాష్ట్రానికి వస్తున్నాయని తెలిపారు. పుట్టపర్తి నుంచి బెంగళూరు వరకు డిఫెన్స్ కారిడార్‌గా, రాయలసీమను రూ.40 వేల కోట్ల పెట్టుబడితో ఉద్యాన హబ్‌గా అభివృద్ధి చేస్తామన్నారు. కేవలం 36 రోజుల్లోనే ఐదో తరం ఫైటర్ జెట్ యుద్ధ విమానాల టెస్టింగ్ ఫెసిలిటీని రాయలసీమలో ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. సూర్యలంక, గండికోట వంటి పర్యాటక ప్రాంతాలను ప్రపంచస్థాయిలో తీర్చిదిద్దుతామన్నారు.ప్రధానమంత్రి మోదీ ఇచ్చిన 'చిప్ టు షిప్' పిలుపునకు అనుగుణంగా రాష్ట్రంలో మాన్యుఫ్యాక్చరింగ్‌పై దృష్టి సారించామని సీఎం తెలిపారు. కేవలం ఒప్పందాలు చేసుకోవడమే కాకుండా, పరిశ్రమలు వాస్తవ రూపంలో కార్యకలాపాలు ప్రారంభించేలా చూస్తున్నామని, 'సైనింగ్, గ్రౌండింగ్, ఓపెనింగ్' తమ ప్రభుత్వ విధానమని పునరుద్ఘాటించారు. గత 23 నెలల్లో నెలకు రూ.లక్ష కోట్ల చొప్పున మొత్తం రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకొచ్చామని ఆయన వెల్లడించారు.ఎంఎస్‌ఎంఈ రంగానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని చంద్రబాబు తెలిపారు. వ్యవసాయం తర్వాత అత్యధిక ఉద్యోగాలు కల్పిస్తున్న ఈ రంగాన్ని ప్రోత్సహించేందుకు ఎంఎస్‌ఎంఈ పాలసీతో పాటు ప్రైవేట్ పారిశ్రామిక పార్కుల పాలసీలను తీసుకొచ్చామన్నారు. ప్రతి నియోజకవర్గంలో ఒక ఎంఎస్‌ఎంఈ పార్క్ ఏర్పాటు చేయాలని నిర్ణయించామని, ఇప్పటికే 100 పార్కులకు శంకుస్థాపన చేశామని చెప్పారు. 'వన్ ఫ్యామిలీ, వన్ ఎంటర్‌ప్రెన్యూర్' లక్ష్యంగా పనిచే స్తున్నామని, ఈ ఏడాది 5 లక్షల మంది డ్వాక్రా మహిళలను పారిశ్రా మికవేత్తలుగా మారుస్తామని ప్రకటించారు. రాష్ట్రం నుంచి 100 యునికార్న్ సంస్థలను ఏర్పాటు చేయడమే లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

**డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ కళావేదికను ప్రారంభించిన సీఎం**

అంతకుముందు, విజయవాడలో 4.4 ఎకరాల విస్తీర్ణంలో 1.45 లక్షల చదరపు అడుగుల స్థలంలో నూతనంగా నిర్మించిన డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ కళావేదికను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. రాష్ట్రంలో ఇలాంటి మరో ఐదు కన్వెన్షన్ సెంటర్లను నిర్మిస్తామని ఈ వేదికగా సీఎం హామీ ఇచ్చారు.

## ఇంధన ధరల పెంపు.. ట్యాక్స్ తగ్గిస్తే రూ.1 లక్ష కోట్ల నష్టం:

- మొదటి పేజి తరువాయి

పనిగట్టుకొని ప్రజల్లో భయాందోళనలు సృష్టిస్తున్నారని, అలాంటి వాటికి తావులేదని స్పష్టం చేశారు.

**రాహుల్‌కు పరోక్ష కౌంటర్**

స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్ఐడీబీఐ) 37వ వార్షికోత్సవంలో మాట్లాడిన మంత్రి ప్రభుత్వంపై వస్తున్న విమర్శలను తిప్పికొట్టారు. పశ్చిమాసియా సంక్షోభం ఉన్నప్పటికీ దేశ ఆర్థిక వ్యవస్థ పటిష్ఠంగా ఉందని స్పష్టం చేశారు. కానీ కొంతమంది అంతా మునిగిపోతోందనేలా భయాలు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. పరోక్షంగా రాహుల్ గాంధీని ఉద్దేశించి ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. ఇటీవల ఆయన దేశ ఆర్థిక వ్యవస్థ తీవ్ర సంక్షోభం ఎదుర్కోబోతోందని హెచ్చరించిన విషయం తెలిసిందే.

**'3-ఎఫ్' ఫార్ములా**

పశ్చిమాసియా సంక్షోభం మొదలై మూడు నెలలు కావస్తున్న తరుణంలో ప్రభుత్వం '3-ఎఫ్' (ఫ్యూయల్, ఫెర్టిలైజర్, ఫారెక్స్ - ఇంధనం, ఎరువులు, విదేశీ మారకం)పై ప్రత్యేక దృష్టి సారించిందని నిర్మలా సీతారామన్ తెలిపారు. అంతర్జాతీయ ఒత్తిళ్ల వల్ల ఎరువుల ధరలు ఊహించని స్థాయికి చేరాయని, బంగారం ధరలు పెరగడం కూడా సవాలుగా మారిందని చెప్పారు. బయటి సంక్షోభాలను తట్టుకునేలా మోదీ నేతృత్వంలో వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నట్లు వివరించారు.

**భయాందోళనలు వద్దు**

ప్రస్తుత సవాళ్లు అన్నీ అంతర్జాతీయ పరిస్థితుల వల్ల వచ్చినవేనని, దేశీయంగా ఆర్థిక పరిస్థితి సానుకూలంగానే ఉందని నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. సామాన్య ప్రజలు సాధిస్తున్న విజయాలను మరిచిపోయి, కేవలం నెగటివిటీని ప్రచారం చేయడం సరికాదన్నారు. మన దేశం ఇలాంటి భయానక ప్రచారాలను భరించలేదని, మన మాటలు, చేతల ద్వారా ప్రజల్లో నమ్మకాన్ని, ధైర్యాన్ని నింపాల్సిన అవసరం ఉందని హితవు పలికారు.

## పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలపై స్పందించిన మల్లికార్జున ఖర్గే

అంతర్జాతీయంగా చమురు ధరలు పెరుగుతుండటంతో ప్రభుత్వరంగ చమురు సంస్థలు ఆ భారాన్ని వినియోగదారులకు బదలాయిస్తున్నాయి. ఈరోజు మరోసారి పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయి. దీంతో లీటర్ పెట్రోల్‌పై రూ.2.84, డీజిల్‌పై రూ.2.86 చొప్పున పెరిగింది. పెట్రోల్, డీజిల్ ధరలు గత రెండు వారాల్లో పలుమార్లు పెరిగాయి. దీంతో ఢిల్లీలో లీటర్ పెట్రోల్ ధర రూ.102.12, లీటర్ డీజిల్ రూ.95.25గా, హైదరాబాద్‌లో పెట్రోల్ రూ.115.58, డీజిల్ ధర రూ.103.74గా ఉంది.పెట్రోల్, డీజిల్ పెరుగుదలపై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో ఇంధన ధరల భారం రోజురోజుకూ పెరుగుతోందని అన్నారు. రోజువారీ దోపిడీ వల్ల ఎవరు బాగుపడుతున్నారని ప్రశ్నించారు. సామాన్యుల పొదుపును తగలబెట్టడానికి మోదీ ప్రభుత్వం పెట్రోల్ చల్లుతోందని విమర్శించారు. రెండు వారాల్లో పెట్రోల్, డీజిల్ ధరలు నాలుగుసార్లు పెరిగాయని మండిపడ్డారు.2014లో లీటర్ పెట్రోల్ రూ.71.41గా ఉంటే ఇప్పుడు రూ.102.12కు చేరుకుందని గుర్తు చేశారు. రోజువారీ ఇంధన దోపిడీ ఇంకా ముగిసిపోలేదని హెచ్చరించారు. గత పన్నెండేళ్లలో మోదీ ప్రభుత్వం ఇంధనంపై రూ.43 లక్షల కోట్లు దోచుకుందని విమర్శించారు. పెట్రోల్, డీజిల్ ధరలు నాలుగోసారి పెరగడంతో ఈరోజు హెచ్‌పీసీఎల్, బీపీసీఎల్, ఐవోసీ షేర్లు పెరిగినట్లు చెప్పారు. ప్రజల అవసరాల కంటే లాభానికే ప్రాధాన్యం ఇవ్వడం బీజేపీ నైజమని విమర్శించారు. ఇంధన ధరల పేరుతో రైతుల నుంచి ఎంఎస్‌ఎంఈల వరకు, సమాజంలోని ప్రతి వర్గం బీజేపీ దోపిడీ భారాన్ని మోస్తోందని అన్నారు.

## పోక్సో కేసులో దోషికి రెండు మరణశిక్షలు విధిస్తూ కోర్టు తీర్పు


- మొదటి పేజి తరువాయి

చేసి హత్య చేసినట్లు విచారణలో తేలింది.ఈ కేసును విచారించిన న్యాయస్థానం, విద్యార్థినిపై అత్యాచారానికి పాల్పడటమే కాకుండా అతి దారుణంగా ప్రవర్తించినందుకు గానూ ఈ శిక్షలు విధిస్తున్నట్లు తెలిపింది. దీనిని అరుదైన కేసుగా పేర్కొన్న పోక్సో కోర్టు, గతంలోనూ పలు నేరాల్లో అతడికి ప్రమేయం ఉన్నట్లు విచారణలో వెల్లడైందని తెలిపింది. విలాతికుళం సమీపంలోని వేదనాథం గ్రామానికి చెందిన పన్నెండో తరగతి చదువుతున్న విద్యార్థిని మార్చి 10వ తేదీ సాయంత్రం నుంచి కనిపించకుండా పోయింది. తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశారు. మరుసటి రోజు వేదనాథం అటవీ ప్రాంతంలో తీవ్ర గాయాలతో విగతజీవిగా కనిపించింది. తాము ఫిర్యాదు చేసినప్పటికీ పోలీసులు వెంటనే స్పందించలేదని తల్లిదండ్రులు ఆరోపించారు.

ఈ కేసుకు సంబంధించి ఉన్నతాధికారులు స్థానిక ఇన్‌స్పెక్టర్‌ను సస్పెండ్ చేశారు. అనంతరం దర్యాప్తు చేపట్టిన పోలీసులు సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా మార్చి 19న నిందితుడిని అరెస్టు చేశారు. అతడు గతంలోనూ ఓ వృద్ధురాలిపై అత్యాచారానికి పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. విద్యార్థినిపై హత్యాచారం జరిగిన సమయంలో అతడు బెయిల్‌పై బయట ఉన్నాడు

# బాదంపప్పు బాగోతాలు -3

- జీవో రాకముందే ఇనాం భూముల ఆన్‌లైన్ ఎలా సాధ్యం..?
- తాడేపల్లిగూడెం--పెంటపాడు భూ సెటిల్మెంట్ల వెనుక "బాదంపప్పు--ఎమ్మార్వో" లింక్ ఏంటీ..?
- జీవోకు ముందే ఇనాం భూముల ఆన్‌లైన్ ఎలా జరిగింది..?
- తాడేపల్లిగూడెంలో లంచాల వసూళ్లతో భారీ భూ దందా జరిగిందా..?
- పెంటపాడు మండలంలో జరిగిన రిజిస్ట్రేషన్ల వెనుక అసలు మాస్టర్‌మైండ్ ఎవరు..?
- "బాదంపప్పు" సెటిల్మెంట్ చెప్పితే... ఎమ్మార్వో ఆన్‌లైన్ చేసేవాడా..?
- భూముల వివాదాల్లో పోలీస్--రెవెన్యూ నెక్సస్‌పై పెరుగుతున్న అనుమానాలు..!
- రాష్ట్ర ప్రభుత్వ జీవో రాకముందే కోట్ల విలువైన ఇనాం భూములు చేతులు మారాయా..?




**ఎడిటర్, పెన్ పవర్ భీమవరం /తాడేపల్లిగూడెం మే 25:** ?రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న భూ కుంభకోణాల్లో పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెం, పెంటపాడు మండలాలు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇనాం భూముల క్రమబద్ధీకరణ లేదా ఆన్‌లైన్ ప్రక్రియకు సంబంధించి ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పష్టమైన జీవో వెలువడక ముందే.. ఇక్కడ కోట్ల రూపాయల విలువైన భూములు ఆన్‌లైన్ అయిపోయాయి! ప్రభుత్వ ఆదేశాలు లేవు, ఉన్నతాధికారుల అనుమతులు లేవు.. కానీ రెవెన్యూ రికార్డుల్లో మాత్రం భూముల స్వరూపం మారిపోయింది. అసలు జీవో రాకముందే ఈ ఇనాం భూములను ఆన్‌లైన్ లోకి ఎలా ఎక్కించారు? దీని వెనుక నడిచిన రహస్య శక్తులు ఏవి? అనే కోణంలో 'పెన్ పవర్' లోతుగా పరిశీలించగా విస్తుపోయే నిజాలు వెలుగుచూశాయి.

**తాడేపల్లిగూడెంలో లంచాల వసూళ్లతో భారీ భూ దందా జరిగిందా..?**

?తాడేపల్లిగూడెం మండలంలో గత కొంతకాలంగా సాగిన భూ దందా వెనుక భారీ స్థాయిలో లంచాలు చేతులు మారాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వివాదాస్పదంగా ఉన్న ఇనాం భూములను క్లియర్ చేసేందుకు, వాటిని ప్రైవేటు వ్యక్తుల పేరిట ఆన్‌లైన్ చేసేందుకు ఒక వ్యవస్థీకృత నెట్‌వర్క్ పనిచేసినట్లు తెలుస్తోంది. ఎకరాకు ఇన్ని లక్షలు అంటూ రేట్లు ఫిక్స్ చేసి, మధ్యవర్తుల ద్వారా కోట్ల రూపాయల వసూళ్లకు తెరలేపినట్లు స్థానికంగా గట్టి ప్రచారం సాగుతోంది. ఈ లంచాల పర్వం వెనుక ఒక పక్కా ప్లాన్ ప్రకారం ప్రభుత్వ భూములను, ఇనాం భూములను ప్రైవేటు వ్యక్తుల పరం చేశారనే ఆరోపణలు ఇప్పుడు రెవెన్యూ వర్గాల్లో తీవ్ర కలకలం రేపుతున్నాయి.

**పెంటపాడు మండలంలో జరిగిన రిజిస్ట్రేషన్ల వెనుక అసలు మాస్టర్‌మైండ్ ఎవరు..?**

ఈ అక్రమ భూ దందా కేవలం తాడేపల్లిగూడెం మండలంతోనే ఆగిపోలేదు. దీని సెగ పక్కనే ఉన్న పెంటపాడు మండలానికి కూడా పాకింది. పెంటపాడు మండల పరిధిలో కూడా భారీ ఎత్తున ఇనాం భూముల రిజిస్ట్రేషన్లు జరిగినట్లు విశ్వసనీయ సమాచారం. నిబంధనలకు విరుద్ధంగా, ఎలాంటి లీగల్ క్లియరెన్స్ లేని భూములకు కూడా చకచకా రిజిస్ట్రేషన్లు ఎలా జరిగిపోయాయి? రిజిస్ట్రేషన్ల శాఖను, రెవెన్యూ శాఖను వెనకుండి నడిపించిన ఆ 'మాస్టర్‌మైండ్' ఎవరు?

తెర వెనుక ఉండి చక్రం తిప్పిన ఆ అదృశ్య హస్తం ఎవరిది? అన్న ప్రశ్నలు ఇప్పుడు జిల్లా వ్యాప్తంగా సంచలనంగా మారాయి.

**"బాదంపప్పు" సెటిల్మెంట్ చెప్పితే... ఎమ్మార్వో ఆన్‌లైన్ చేసేవాడా..?**

ఈ మొత్తం వ్యవహారంలో అప్పటి తాడేపల్లిగూడెం/ ప్రస్తుత పెంటపాడు ఎమ్మార్వో, సునీల్ పాత్రపై తీవ్ర స్థాయిలో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆయన హయాంలోనే ఈ భూముల ఆన్‌లైన్ ప్రక్రియ వేగవంతంగా జరిగిందని ఆరోపణలు వస్తున్నాయి. అయితే, ఇక్కడే ట్విస్ట్ ఏంటంటే.. ఈ కథలో "బాదంపప్పు"గా పేరుగాంచిన ఒక కీలక పోలీస్ అధికారి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది!

**ఇన్సైడ్ టాక్:**

స్థానిక వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం.. భూ వివాదాలు, ఇనాం భూముల సెటిల్మెంట్ల విషయంలో ఈ "బాదంపప్పు" అనే అధికారి రంగంలోకి దిగేవారని సమాచారం.

ఆయన స్టేషన్ పరిధి దాటి, సివిల్ వివాదాల్లో తలదూర్చి సెటిల్మెంట్లు చేసేవారని టాక్. "బాదంపప్పు" గ్రీన్ సిగ్నల్ ఇచ్చి, సెటిల్మెంట్ ఓకే అని చెబితే చాలు.. అప్పటి ఎమ్మార్వో సునీల్ వెనకా ముందు చూసుకోకుండా రికార్డులను ఆన్‌లైన్ చేసేవారనే ప్రచారం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.

**భూముల వివాదాల్లో పోలీస్--రెవెన్యూ నెక్సస్‌పై పెరుగుతున్న అనుమానాలు..!**

సాధారణంగా భూ వివాదాలు సివిల్ కోర్టుల పరిధిలోకి వస్తాయి. శాంతిభద్రతల సమస్య వస్తే తప్ప పోలీసులు ఇందులో జోక్యం చేసుకోకూడదు. కానీ, తాడేపల్లిగూడెం, పెంటపాడు పరిధిలో మాత్రం సీన్ రివర్స్ అయింది. పోలీస్ అధికారి "బాదంపప్పు", రెవెన్యూ అధికారి ఎమ్మార్వో సునీల్ ఇద్దరూ చేతులు కలిపి ఒక అపవిత్ర కూటమిగా (నెక్సస్) ఏర్పడ్డారనే అనుమానాలు బలపడుతున్నాయి. ఎవరైనా భూమి వివాదాలతో పోలీస్ స్టేషన్ మెట్లెక్కితే.. అక్కడ "బాదంపప్పు" తన స్టైల్ లో ఒత్తిడి తెచ్చి, ఆపై రెవెన్యూ వ్యవస్థను లూప్ లోకి తీసుకుని రికార్డులు మార్పించేవారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఒకరికొకరు సహకరించుకుంటూ ప్రభుత్వ ఆస్తులను, ఇనాం భూములను ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టేలా ఈ పోలీస్-రెవెన్యూ నెక్సస్ పనిచేసిందనే వాదనలకు బలం చేకూరుతోంది.

**ప్రభుత్వ జీవో రాకముందే కోట్ల విలువైన ఇనాం భూములు చేతులు మారాయా..?**

చట్ట ప్రకారం ఇనాం భూములపై ఎలాంటి నిర్ణయం తీసుకోవాలన్నా ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఉత్తర్వులు ( జీ ఓ) రావాలి. కానీ ఇక్కడ ప్రభుత్వ జీవో కంటే ముందే రికార్డులు మారిపోయాయి, రిజిస్ట్రేషన్లు జరిగిపోయాయి, కోట్ల విలువైన భూములు యజమానులను మార్చేసుకున్నాయి!

ఈ మహా భూ భాగోతంపై ఇప్పుడు ప్రజలు, బాధితులు ముక్తకంఠంతో కొన్ని ప్రశ్నలను సంధిస్తున్నారు.

ప్రభుత్వం నుంచి ఎలాంటి జీవో రాకుండానే కోట్ల విలువైన ఇనాం భూములు ఆన్‌లైన్ లోకి ఎలా వచ్చాయి? సాంకేతిక వ్యవస్థను ఎలా మేనేజ్ చేశారు?

ఒక సివిల్ వివాదంలో, ఇనాం భూముల క్లియరెన్స్ లో పోలీస్ అధికారి "బాదంపప్పు" జోక్యం ఏంటి? ఆయనకు, రెవెన్యూ అధికారులకు ఉన్న సంబంధం ఏంటి?

ఈ అక్రమ ఆన్‌లైన్, రిజిస్ట్రేషన్ల వెనుక లంచాల రూపంలో ఎన్ని కోట్లు చేతులు మారాయి? ఈ సొమ్ము ఎవరెవరి జేబుల్లోకి వెళ్ళింది?

**చివరిగా :**

తాడేపల్లిగూడెం, పెంటపాడు మండలాల్లో జరిగిన ఈ ఇనాం భూముల అక్రమ ఆన్‌లైన్ వ్యవహారంపై కేవలం శాఖాపరమైన విచారణ సరిపోదని. దీని వెనుక పెద్ద తిమింగలాలు ఉన్నాయని, కాబట్టి, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి విజిలెన్స్ మరియు ఏసీబీ అధికారులతో సమగ్ర ఉన్నత స్థాయి దర్యాప్తు జరిపించాలని, అక్రమాలకు పాల్పడిన ఎమ్మార్వో సునీల్, సదరు బాదంపప్పు (పోలీస్ అధికారి) పై కఠిన చర్యలు తీసుకుని, ప్రభుత్వ భూములను కాపాడాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు!

**ఎపిసోడ్ 13**

**బాదంపప్పు ఆస్తులు చిట్టా వింటే నోర్లు వెళ్ళబెట్టాల్సిందేనా..?**
**బంధువుల పేరు మీద ఎక్కడెక్కడ ఎంత ఆస్తులు కూడ బెట్టాడు..?**
**లాకర్ లలో ఉన్న ఆ బంగారులక్ష్మీ విలువ ఎంత ..?**
**సర్వీసులోకి వచ్చేటప్పటికీ బాదంపప్పు ఆస్తి ఎంత..?**
**ఇప్పుడు బాదంపప్పు ఆస్తి ఎంత..?**
**చదువుతూనే ఉండండి క్రైమ్ అండ్ సస్పెన్స్ థ్రిల్లర్ సినిమాలు తలపించే బాదంపప్పు కథలు**

## 'ఇంకా పాఠాలు నేర్చుకోలేదు'.. నీట్ పేపర్ లీక్‌లపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం!

- మొదటి పేజి తరువాయి

పరీక్షల నిర్వహణలో పారదర్శకత లోపించిందని ఫైమా, యూడీఎఫ్ సంస్థలు సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. లోపభూయిష్టంగా మారిన ఎన్‌టీఏ స్థానంలో సరికొత్త వ్యవస్థను తీసుకురావాలని లేదా దాన్ని పూర్తిగా ప్రక్షాళన చేయాలని కోర్టును కోరారు. నీట్ యూజీ పరీక్షలను కట్టుదిట్టంగా, స్వతంత్రంగా నిర్వహించేలా ఒక పటిష్ఠమైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని పిటిషన్‌లో డిమాండ్ చేశారు.

**మూడు రోజుల్లో అఫిడవిట్**

గత నీట్ పేపర్ లీక్ వివాదం తర్వాత పరీక్షల పర్యవేక్షణ కోసం కోర్టు ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. గతేడాది నవంబర్ 14న ఏర్పాటైన ఈ మానిటరింగ్ కమిటీ చేసిన సిఫార్సులను ఎంతవరకు అమలు చేశారో స్పష్టం చేస్తూ అఫిడవిట్ దాఖలు చేయాలని సుప్రీంకోర్టు ఎన్‌టీఏను ఆదేశించింది. ఈ కమిటీకి నేతృత్వం వహించిన జస్టిస్ రాధాకృష్ణన్ కూడా సిఫార్సుల అమలుపై తీసుకున్న చర్యలను కోర్టుకు వివరించాల్సి ఉంటుంది. ఈ అఫిడవిట్లను మూడు రోజుల్లోగా సమర్పించాలని గడువు విధించింది.

## గొడ్డలి పార్టీకి గత ఎన్నికల్లో ప్రజలు సరైన బుద్ధి చెప్పారు

- మొదటి పేజి తరువాయి

'నాకెంత.. నీకెంత' అంటూ దోచుకున్న ఆ 'గొడ్డలి పార్టీ'కి గత ఎన్నికల్లో ప్రజలే సరైన బుద్ధి చెప్పారని, రాబోయే రోజుల్లో ఆ పార్టీ శాశ్వతంగా తుడిచిపెట్టుకుపోవడం ఖాయమని జోస్యం చెప్పారు.గత ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్ భూములను ఆక్రమించుకోవాలని చూస్తే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీఎం చంద్రబాబు కేంద్రంతో మాట్లాడి రూ.15 వేల కోట్లు మంజూరు చేయించి ఉక్కు పరిశ్రమను కాపాడారని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ నాయకత్వంలో 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానంతో కేవలం 23 నెలల్లోనే రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులను రాష్ట్రానికి ఆకర్షించామని, యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనే తమ ప్రథమ ప్రాధాన్యమని స్పష్టం చేశారు.

శ్రీకాకుళం జిల్లాలో వలసలను అరికట్టేందుకు పరిశ్రమల స్థాపన అవసరమన్న ఆయన... నియోజకవర్గ తాగునీటి సమస్యకు రూ.620 కోట్లు మంజూరు చేశామన్నారు. జిల్లా ప్రజల 60 ఏళ్ల కల అయిన 'నేరడి బ్యారేజీ'ని 2029 నాటికి వంద శాతం పూర్తి చేసి జిల్లాను సస్యశ్యామలం చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

## గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై పవన్ కల్యాణ్ అసంతృప్తి

- మొదటి పేజి తరువాయి

ఆధ్యాత్మిక వేడుకకు ఇప్పటివరకు సరైన సన్నద్ధత కనిపించడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.8,600 కోట్ల వ్యయంతో చేపట్టాల్సిన పనులకు ఇప్పటికీ డీపీఆర్‌లు సిద్ధం కాకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. కాగితాలపై ప్రణాళికలు కాకుండా క్షేత్ర స్థాయిలో పనులు కనిపించాలని చెప్పారు. క్షేత్ర స్థాయిలో వాస్తవ పరిస్థితులు ఎలా ఉన్నాయో సీఎం చంద్రబాబుకు వివరించాలని అధికారులను ఆదేశించారు.సరైన ప్రణాళిక లేకుండా ఒకే ఏడాదిలో 7 వేల పనులు హడావుడిగా చేస్తే నాణ్యత దెబ్బతింటుందని పవన్ హెచ్చరించారు. "పాడైపోయిన సిమెంట్‌తో పనులు చేసి ప్రమాదాలు జరిగితే ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుంది, స్పష్టమైన డేటా లేకుండా అడిగితే కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వదు" అని స్పష్టం చేశారు. గత పుష్కరాల తొక్కిసలాట ఘటనలు పునరావృతం కాకుండా, ఆరు జిల్లాల్లోని 274 పంచాయతీల వరకు ఏర్పాట్లు విస్తరించాలని, గోదావరి కాలుష్య నివారణకు టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ అంశాన్ని త్వరలోనే కేబినెట్‌లో చర్చిస్తామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ, పుష్కరాల నిధుల సమీకరణలో పవన్ కల్యాణ్ ఆశాకిరణంలా నిలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## కూకట్‌పల్లి బీఆర్‌ఎస్ సమావేశంలో పాల్గొన్న కేటీఆర్.. పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం

- మొదటి పేజి తరువాయి

కాంగ్రెస్, బీజేపీలు నమోదు చేయిస్తున్న దొంగ, డూప్లికేట్ ఓట్ల పట్ల బీఆర్‌ఎస్ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని, ఏ ఒక్క ఓటరును కోల్పోకుండా క్షేత్రస్థాయిలో పక్కాగా పనిచేయాలని కేటీఆర్ దిశానిర్దేశం చేశారు. రాబోయే రోజుల్లో బీఆర్‌ఎస్ తిరిగి అధికారంలోకి రాగానే హైదరాబాద్ నగరంలో ప్రతి ఇంటికీ 24 గంటల పాటు నిరంతరం తాగునీటిని సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. గతంలో తెలంగాణకు 24 గంటల ఉచిత కరెంట్ ఇచ్చిన ఘనత కేసీఆర్‌దేనని, అదే రీతిలో నగరానికి నిరంతర మంచి నీరు అందించేది కూడా కేసీఆరేనని స్పష్టం చేశారు. కాంగ్రెస్ మార్కు పరిపాలనపై పూర్తి అవగాహన ఉండబట్టే, నగర ప్రజలు గత ఎన్నికల్లో ఆ పార్టీకి ఒక్క సీటు కూడా ఇవ్వలేదని అన్నారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ కట్టిన ఫ్లై ఓవర్లు, ఆసుపత్రులు, ప్రభుత్వ భవనాలను ఇప్పుడు కాంగ్రెస్ నేతలు ఓపెన్ చేస్తూ... తామే కట్టామంటూ అబద్ధాలు చెప్పుకుంటున్నారని మండిపడ్డారు. గతంలో తాము కేవలం అభివృద్ధిపైనే దృష్టి పెట్టామని, అయితే ఈసారి అధికారంలోకి వచ్చాక పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు, నాయకుడికి తగిన ప్రాధాన్యత, గౌరవం కల్పిస్తామని హామీ ఇచ్చారు.

# రంపచోడవరం ఎస్డీపీవో అష్రఫ్ అలీ పిలుపు



**ముస్లిం పెద్దలతో శాంతి కమిటీ సమావేశం**

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్ మే 25 :**రానున్న బక్రీద్ పండుగను శాంతియుత వాతావరణంలో, పరస్పర సహకారంతో జరుపుకోవాలని రంపచోడవరం ఎస్డీపీవో అష్రఫ్ అలీ పిలుపునిచ్చారు.బక్రీద్ పండుగ ఏర్పాట్ల నేపథ్యంలో సోమవారం రంపచోడవరంలో ముస్లిం మత పెద్దలు, స్థానిక ప్రముఖులతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్డీపీవో మాట్లాడుతూ పండుగ సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అందరూ పోలీసు శాఖకు సహకరించాలని కోరారు.ప్రజలు సామరస్య వాతావరణాన్ని కాపాడుతూ పండుగను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని సూచించారు. పండుగ సందర్భంగా ట్రాఫిక్, భద్రత, ప్రార్థనా కార్యక్రమాల నిర్వహణపై పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతుందని తెలిపారు.ముస్లిం పెద్దలు కూడా పోలీసు శాఖ సూచనలను పాటిస్తూ శాంతి భద్రతల పరిరక్షణకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. సమావేశంలో పోలీసు అధికారులు, ముస్లిం మత పెద్దలు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.




# ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ప్రజా ప్రతినిధులు, అధికారులు స్వాగతం





**రాజ మహేంద్రవరం, పెన్ పవర్, మే 25:**నగర పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ప్రజా ప్రతినిధులు, అధికారులు స్థానిక షెల్టన్ హోటల్ వద్ద స్వాగతం పలికారు. స్వాగతం పలికిన వారిలో రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్, జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, ఎస్పీ డి నరసింహ కిషోర్, జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్, మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా , రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు ఉన్నారు.

## గోదావరి నది ప్రాంతంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ క్షేత్ర స్థాయి పరిశీలన





**రాజ మహేంద్రవరం పెన్ పవర్, మే 25** వచ్చే సంవత్సరం పుష్కరాలు జరగనున్న క్రమంలో సోమవారం గోదావరి నదిలో బోటులో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గోదావరి నది పరివాహక ప్రాంతాలను పుష్కర ఘాట్లను పరిశీలించారు.

క్షేత్ర స్థాయిలో నల్లా ఛానల్ వద్ద నది ప్రవాహ పరిస్థితుల ను ఆయన పరిశీలన చేశారు. తొలుత పుష్కర ఘాట్ నుంచి కోటిలింగాల ఘాట్ వరకు బోటు ప్రయాణం చేసారు.

కోటిలింగాల ఘాట్ వద్ద నది తీర ప్రాంతాన్ని సందర్శించారు. నల్లా ఛానల్ ప్రాంతంలో నదీ జలాల నమూనాల సేకరణ ప్రక్రియ పరిశీలన

కన్వేయర్ బెల్ట్ ప్రాంతాన్ని ఉప ముఖ్యమంత్రిపరిశీలించనున్నారు

అనంతరం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయానికి చేరుకుని అధికారులతో, ప్రజా ప్రతినిధులతో పుష్కరాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సమీప మురుగు నీటి శుద్ధి కేంద్రం (ఎస్‌టీపీ) ను సందర్శించారు.ఉప ముఖ్యమంత్రి వెంట రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ , ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ పి. హరి ప్రసాద్, ఎంపీ డా. దగ్గుబాటి పురందేశ్వరి, అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ,అధికారుల బృందం లో పంచాయతీరాజ్ కమిషనర్ జాయింట్ సెక్రటరీ కృష్ణ తేజా, ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలాల్ దండే, కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్ పి. కృష్ణయ్య, జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, ఎస్పీ డీ. నరసింహ కిషోర్, జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్, మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా తదితర అధికారులు

మిషన్ క్లీన్ కృష్ణా గోదావరి కాల్వల డైరెక్టర్ జి.సి. కిషోర్ కుమార్, పీసీబీ మెంబర్ సెక్రటరీ ఎస్. శరవణన్ తదితర ఉన్నతాధికారులు ఉన్నారు

## విద్య, ఆరోగ్య అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట




**న్యూఢిల్లీలో జరిగిన సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి**

**గంగవరం /న్యూఢిల్లీ, పెన్ పవర్, మే 25 :**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా మరియు ఆరోగ్య రంగాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ మౌలిక వసతుల కల్పనపై దృష్టి సారిస్తున్నాయని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ అధ్యక్షురాలు, ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి తెలిపారు.సోమవారం న్యూఢిల్లీలో నిర్వహించిన విద్యా, ఆరోగ్య రంగ సంస్కరణలపై సదస్సులో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, విద్యావంతమైన మరియు ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం కోసం ప్రభుత్వాలు విస్తృత స్థాయిలో ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నాయని పేర్కొన్నారు.ప్రజల్లో చైతన్యం పెంపొందించడం ద్వారా క్షేత్రస్థాయిలో మార్పు తీసుకురావడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. ఇటువంటి కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# పాడిగెదే చూడుపరీక్ష కోసం రైతన్న ఎదురుచూపు


**పశువైద్యం.. అందని దైన్యం!**



**ఏలూరు మే 25 పెన్‌పవర్ :**గత వైకాపా ప్రభుత్వ పాలనలో ఐదేళ్ల పాటు పశు వైద్యం పడకేసింది.పశువులకు అవసరమైన మందుల సరఫరా సక్రమంగా జరుగలేదు.దాణా పంపిణీ అసలే లేదు పశుభీమా పథకాన్ని అమలు చేయలేదు.ఫలితంగా పాడి రైతులు విలవిలలాడిపోయారు.కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత పశుసంరక్షణకు ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి పశుసంపద సంక్షేమానికి,రైతాంగానికి తోడ్పాటు నిస్తోంది.గ్రామీణ ప్రాంతాలలో పశు వైద్య సేవలందించే వైద్యులు విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు.సమయ పాలన పాటించకుండా నిర్ణీత సమయంలో పశువైద్య కేంద్రాలను తెరువక పోవడంతో రైతులు తమ పశువులకు వైద్యా సేవల కోసం రోజుల తరబడి ఎదురు చూడాల్సిన దయనీయ పరిస్దితి గ్రామీణ ప్రాంతాల్లో నెలకొని ఉంది.దెందులూరు మండలం శ్రీరామవరం గ్రామంలో పాడి రైతు తన పశువుకు చూడి పరీక్ష కోసం గ్రామంలోని పశువైద్య శాలకు రోజుల తరబడి తిరుగుతున్నా వైద్య శాల సిబ్బంది నిర్ణీత సమయానికి వైద్యశాల తలుపు తెరుచుకోడం లేదని, జూనియర్ వెటర్నరీ వైద్యుడు సమయపాలన పాటించక పోవడంతో,రోజుల తరబడి వైద్యం కోసం ఎదురుచూడాల్సిన పరిస్దితులు నెలకోన్నాయని పాడి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వైద్య సేవల పర్యవేక్షణాధికారుల పర్యవేక్షణ లేక పోవడంతో గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు సక్రమంగా అందడం లేదనే విమర్శలు పాడి రైతుల నుండి వినిపిస్తున్నాయి.సంభందిత శాఖ అధికారులు పర్యవేక్షించి గ్రామీణ ప్రాంత రైతాంగానిక మెరుగైన సేవలు అందించాలని పశుపోషకులు కోరుతున్నారు.


01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# గిరిజనుల ఆర్థికాభివృద్ధే 'జన్ జాతీయ గరీమా ఉత్సవ్' లక్ష్యం




**ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ పథకాలు చేరాలి : జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్**

**'బడి పిలుస్తోంది' ద్వారా 100 శాతం నమోదు లక్ష్యం**

**గంగవరం/ రంపచోడవరం, పెన్ పవర్, మే 25 :**పోలవరం జిల్లా పరిధిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి అర్హులైన లబ్ధిదారునికి చేరవేసి గిరిజనుల ఆర్థికాభివృద్ధిని పెంచడమే "జన్ జాతీయ గరీమా ఉత్సవ్--2026" ముఖ్య ఉద్దేశమని జిల్లా కలెక్టర్ కే దినేష్ కుమార్ పేర్కొన్నారు.సోమవారం రంపచోడవరంలోని ఐటీడీఏ సమావేశ మందిరంలో కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహించిన "జన్ జాతీయ గరీమా ఉత్సవ్--2026" ముగింపు కార్యక్రమానికి కలెక్టర్‌తో పాటు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి, జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మే 18 నుంచి 25 వరకు "సబ్సే దూర్ – – సబ్సే పెహలే" నినాదంతో మారుమూల గిరిజన గ్రామాల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. వికసిత్ భారత్ సంకల్పంలో భాగంగా గిరిజన ప్రాంతాల అభివృద్ధి, వారి సంస్కృతి పరిరక్షణ, ప్రభుత్వ పథకాలను నేరుగా ప్రజలకు అందించడం ప్రధాన లక్ష్యమన్నారు.ఉత్సవం సందర్భంగా సుమారు 2,000 సమస్యల దరఖాస్తులను పరిష్కరించినట్లు కలెక్టర్ వెల్లడించారు. ముఖ్యంగా ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు, పీఎం జన్మన్ పథకాల సమస్యలను పరిష్కరించామని చెప్పారు. జిల్లాలోని ప్రతి గిరిజన కుటుంబానికి ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించి, లబ్ధిలు నేరుగా అందేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు.ఇదే సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న "బడి పిలుస్తోంది" కార్యక్రమంపై కూడా కలెక్టర్ ప్రత్యేకంగా దృష్టి సారించారు. బడి ఈడు పిల్లలందరినీ పాఠశాలల్లో చేర్పించి 100 శాతం నమోదు సాధించడమే లక్ష్యమన్నారు. ముఖ్యంగా జూన్ 12 నాటికి ఒకటో తరగతి ప్రవేశాలను పూర్తి స్థాయిలో నమోదు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు.ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మంచి ఫలితాలు వస్తున్నాయని, గిరిజన ప్రాంతాల్లో విద్య మాత్రమే పిల్లల భవిష్యత్తును మార్చగలదని ఆయన అన్నారు. డ్రాప్‌ఔట్ విద్యార్థులను గుర్తించి తిరిగి పాఠశాలల్లో చేర్పించేందుకు ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత విద్య, మధ్యాహ్న భోజనం, పుస్తకాలు, యూనిఫాం, షూలు, టైలు, బెల్టులు వంటి అన్ని సౌకర్యాలు అందిస్తున్నామని, తల్లిదండ్రులు తమ పిల్లలను తప్పనిసరిగా పాఠశాలకు పంపించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి అంబేద్కర్, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, విద్యాశాఖ అధికారులు, వైద్య, వ్యవసాయ, ఉద్యానవన, మత్స్య శాఖల అధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# ఇవేం..' చెత్త ' పనులు!





✸ కాలువల్లో పూడికతీత పేరిట నిధుల స్వాహా

**ఏలూరు మే 25 పెన్‌పవర్ :**పంచాయితీల్లో కనీస సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం మంజూరు చేస్తున్న నిధులను సక్రమంగా ఖర్చు చేయడంలేదు.పంచాయితీలకు కేటాయించిన 15వ ఆర్థిక సంఘం నిధులు అధికారులు ఇష్టానుసారంగా ఖర్చు చేశారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.నిధుల వ్యయంలో పారదర్శకత లోపించినట్లుగా తెలుస్తోంది.గ్రామాల్లో సౌకర్యాల కల్పనకు ఖచ్చు చేయాల్సిన సొమ్మును ఇష్టానుసారంగా వాడేశారు.ఏలూరు జిల్లాలోని చాలా వరకు పంచాయితీల్లో కాలువల్లో పూడిక తీత తీయకుండానే తీసినట్లు లెక్కలు చూపించి నిధులు బొక్కేసినట్లు తెలుస్తోంది.జిల్లాలోని కొన్ని పంచాయితీ

మండలం నిధులు

(రూ. లక్షల్లో)

వట్లూరు పెదపాడు
పోతునూరు దెందులూరు
జాలిపూడి ఏలూరు రూరల్
అప్పనవీడు పెదపాడు
భీమడోలు భీమడోలు
ద్వారకా తిరుమల ద్వారకా తిరుమల


ఆర్థిక సంఘం నిధులను పంచాయితీ,ఇంజనీరింగ్ అధికారులు కలిసి స్వాహ చేశారు.ఇష్టానుసారంగా లెక్కలు చూపిస్తున్నారు.కాలువల్లో పూడిక తీత తీయకుండానే తీసినట్లుగా ఇంజనీరింగ్ అధికారులుసైతం ఎంబుక్‌లో రికార్డు చేశారు.పంచాయితీ అధికారులు తమ వద్ద పకడ్బందిగా ఎంబుక్ రికార్డులున్నట్లు పేర్కోంటున్నారు. ఇంజనీరింగ్ అధికారుల సహకారంతో జిల్లాలోని కోట్లాది రూపాయల ఆర్థిక సంఘం నిధులను పక్కదారి పట్టించారు.వారికి వేతనాలను సైతం ఆర్థిక సంఘం నిధుల నుంచే చెల్లించారు.వారితో చేయించిన పనులకు ఆర్థిక సంఘం నిధులు ఖర్చుయినట్లు దొంగ లెక్కలు చూపిస్తున్నారు. -పూడిక తీత పనులకు ఇంత భారీగా నిధులు ఖర్చవుతాయా అన్న అనుమానాలు తలెత్తుతున్నాయి.చాలా గ్రామాల్లో కాలువలు పూడికతో కనిపిస్తున్నాయి.ఇంకా చాలా వరకు మరమ్మతులు చేయాల్సినవి ఉన్నాయి.------ దీనిపై డివిజనల్ పంచాయితీ అధికారి అమ్మాజీ పెన్ పవర్ సంప్రదించగా నిధుల వినియోగంపై విచారణ జరిపించి అక్రమాలు తేలితే బాద్యులపైచర్యలు తీసుకుంటామని పేర్కోన్నారు .ఇంజనీరింగ్ అధికారుల సహకారంతో..

# ఇక్కట్లు ఇంతేనా..?



**ఏలూరు మే 25 పెన్ పవర్ :**జిల్లా కేంద్రం ఏలూరు ఫైర్ స్టేషన్ సెంటర్ మీదుగా వాహనాల రాకపోకలతో నిత్యం రద్దీగా ఉంటుంది.జిల్ల ఆసుపత్రి నుండి ఫైర్ స్టేషన్ ఎన్టీఆర్ విగ్రహం మద్యలో ప్రధాన రహదారి పై పెద్ద గుంట ఏర్పడి ప్రమాదకరంగా మారింది.ఈ మార్గంలో ప్రయాణించే వాహన దారులు,పాదచారులు ప్రమాదాల బారిన పడుతున్నారు,రహదారులు భవనాల శాఖ అధికారులు స్పందించి ప్రమాదాలు జరుగకుండా గుంతను పూడ్చాలని కోరుతున్నారు.

# ప్రతి గిరిజన బాలిక ఉన్నత విద్య చదవాలి



✸ బాలికల విద్యకు ప్రభుత్వం అండగా ఉంటుంది
✸ పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, మే 25 :**పోలవరం జిల్లాలో ప్రతి ఆడబిడ్డను తల్లిదండ్రులు తప్పనిసరిగా పాఠశాలలో చేర్పించి ఉన్నత విద్య చదివేలా ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ కే దినేష్ కుమార్ పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, ఉచిత భోజనం, వసతి, అవసరమైన విద్యా సామగ్రి అందుబాటులో ఉన్నాయని, పేదరికం చదువుకు అడ్డంకి కాకూడదని ఆయన స్పష్టం చేశారు.సోమవారం రంపచోడవరంలోని ఐటీడీఏ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో అడ్డతీగల మండలం సోమన్నపాలెం గ్రామానికి చెందిన గిరిజన బాలిక బూడిద లోవకుమారిని జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. విశాఖపట్నంలో న్యాయ విద్య (లా) పూర్తి చేసిన లోవకుమారి, మాస్టర్ ఆఫ్ లా (ఎల్ఎల్ఎం) చదువుకోవడానికి ఆర్థిక సహాయం అందించాలని జిల్లా కలెక్టర్‌ను కోరగా, ఆమె పట్టుదల, కృషిని ప్రశంసిస్తూ కలెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్ శాలువాతో సత్కరించారు.
లోవకుమారి తల్లిదండ్రులు బూడిద దేవుడు, బూడిద లక్ష్మీదేవి కూలి పనులు చేస్తూ తమ కుమార్తెను న్యాయవాదిగా చదివించడం గొప్ప విషయమని కలెక్టర్ పేర్కొన్నారు. ఇలాంటి తల్లిదండ్రులు ఇతరులకు ఆదర్శంగా నిలవాలని ఆయన అన్నారు. జిల్లాలోని ప్రతి గిరిజన బాలిక ఉన్నత చదువులు అభ్యసించేలా జిల్లా యంత్రాంగం అన్ని విధాలా ప్రోత్సహిస్తుందని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోవని, విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని ఆయన చెప్పారు. బాలబాలికలను స్కూల్‌లో చేర్పించడం తల్లిదండ్రుల బాధ్యత అని, విద్యాశాఖ కూడా దీనిపై ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు.ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి పి. అంబేద్కర్,ఏపీవో జనరల్ డిఎన్వి రమణ,గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మాండయ్య, పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ షేక్ మొహమ్మద్ షరీఫ్,జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీరామ్ మూర్తి,జిల్లా మత్స్యశాఖ అధికారి దిల్షాద్,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామ్మోహన్ రావు,జిల్లా ఉద్యానవన శాఖ అధికారి దేవదానం, పీహెచ్ఓ నరేంద్ర కుమార్,డి డి ఓ వెంకటనారాయణ,డి ఈ బిందు,ఆర్టీవో రాజేష్ కుమార్,డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ పి సరిత,డిఆర్డిఏ పిడి డాక్టర్.రత్నాకర్ రావు,డిసిహెచ్ఓ సాంబశివరావు,పిజిఆర్ఎస్ నోడల్ అధికారి శ్రీనివాస్ విశ్వనాథ్,వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో మహిళ మృతి



**జీలుగుమిల్లి, పెన్ పవర్, మే 25;** కామయ్యపాలెం పాత కాలనీ కి చెందిన ఆముదాలపల్లి నాగ తులసి (35) సోమవారం తెల్లవారుజామున తీవ్ర అనారోగ్యంతో మృతి చెందారు . మృతురాలు భర్త కుమార్ చిన్న హోటల్ నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఇటీవల నాగ తులసి మామ సూర్యనారాయణ పక్షవాతానికి గురై మంచానికే పరిమితమై ఆర్థిక పరిస్థితుల్లో ఇబ్బందులు పడుతుండగా కుటుంబానికి అండగా ఉన్న నాగ తులసి మృతి చెందడం కుటుంబంలో గ్రామంలో తీవ్ర విషాద సాయలు అలముకున్నాయి. విషయాన్ని తెలుసుకున్న గ్రామస్తులు భారీ సంఖ్యలో చేరుకుని ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కూటమి నాయకులు చలగంటి వెంకటేశ్వరరావు, బండారు ధన బాబు, బండారి అనిల్ కుమార్, పానుగంటి శ్రీనివాస్ స్వామి, మందపాటి సూర్య చంద్ర ఘన నివాళు లర్పించి కుటుంబ యజమానులు విజయ్ కుమార్ ధైర్యం ఉండాలని చెప్పి 5000 రూ ఆర్థిక సహాయం అందించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. శాలివాహన సంఘ సభ్యులు 5000 రూ ఆర్థిక సహాయం అందించారు. అందరితో కలివిడిగా ఉండే నాగ తులసి మృతి చెందటం బాధాకరమని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. మృతురాలికి ఇద్దరు కుమారులు ఉన్నారు.

# ఏపీ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ కింద రబ్బర్, జీడిపప్పు ప్రాసెసింగ్ యూనిట్లకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి



✸ పోలవరం జిల్లాలో క్లస్టర్ ఆధారిత పరిశ్రమలకు వేగం
✸ జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ ఆదేశాలు

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, మే 25 :**రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆంధ్రప్రదేశ్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ మార్గదర్శకాల ప్రకారం పోలవరం జిల్లాలో రబ్బర్ మరియు జీడిపప్పు ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపనకు సంబంధించిన ప్రతిపాదనలను తక్షణమే సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కే దినేష్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ రూ.200 కోట్ల వ్యయంతో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్న నేపథ్యంలో, జిల్లాలో లభ్యమయ్యే సహజ వనరులు, గిరిజన ప్రాంతాల సామర్థ్యాన్ని సమర్థవంతంగా వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.క్లస్టర్ విధానంలో కామన్ ఫెసిలిటీ సెంటర్ల ఏర్పాటు ద్వారా సూక్ష్మ పరిశ్రమలకు యంత్రాలు, ప్రాసెసింగ్, నాణ్యత ప్రమాణాలు, మార్కెటింగ్, శిక్షణ వంటి సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని ఆయన తెలిపారు. ముఖ్యంగా రబ్బర్, జీడిపప్పు ఆధారిత పరిశ్రమలకు జిల్లాలో మంచి అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు.జిల్లా హార్టికల్చర్ శాఖ అధికారులు, జిల్లా పరిశ్రమల కేంద్రం అధికారులు పరస్పర సమన్వయంతో సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి, ప్రభుత్వం రూపొందించిన నూతన మార్గదర్శకాల ప్రకారం ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు.

# డంపింగ్ యార్డ్ గా గ్రామం నడిబొడ్డు

✸ చలనం లేని స్వర్ణ గ్రామ సిబ్బంది





**వై రామవరం, పెన్ పవర్, మే 25 :** గ్రామాలలో సేకరించిన చెత్తను గ్రామ నడిబొడ్డున డ్రైనేజీలో వేయడంతో డంపింగ్ యార్డ్ గా ఉందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.
మండలంలో చవిటిదిబ్బల గ్రామంలో సేకరించిన చెత్తను గ్రామ నడిబొడ్డున ఉన్న డ్రైనేజీ లో వేసి తగలబెడుతున్నారని గ్రామస్తులు తెలిపారు. నిబంధనల ప్రకారం బహిరంగ ప్రదేశాలలో చెత్తను తగలబెట్టరాదని అధికారులే అంటున్నారని తెలిపారు. గ్రామం నడిబొడ్డులో రహదారి ప్రక్కన ప్లాస్టిక్ వ్యర్థాలను తగలబెట్టి వాయు కాలుష్యానికి పాల్పడుతున్నారని ఆరోపిస్తున్నారు. కాల్చగా మిగిలిన ప్లాస్టిక్ వ్యర్థాలు వర్షాలకు కొట్టుకొను పోయి పంట చేలలో మేటలు వేస్తున్నాయని తెలిపారు. ఈ ప్లాస్టిక్ వల్ల పంట దిగుబడి దెబ్బతింటుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత కొంతకాలం నుండి చెత్తను సేకరించడం లేదని, ట్రైసైకిళ్లు ఎక్కడ ఉన్నాయో కనిపించడం లేదని గ్రామస్తులు తెలిపారు. ఇకనైనా స్వర్ణ గ్రామ సిబ్బంది స్పందించి గ్రామంలో సేకరించిన చెత్తను గ్రామానికి దూరంగా వేయించవలసిన బాధ్యత ఎంతైనా ఉందని గ్రామస్తులు అంటున్నారు.

# డేటా ముందుకు కదలదు,మురుగుపారదు.దోమ ఆగదు..!!





**ఏలూరు మే 25 పెన్‌పవర్ :** ద్వారకాతిరుమల మండలం గొల్లగూడెం గ్రామ పంచాయితీ తిరుమలం పాలెం నుండి రెండుగా విభజించడంతో గ్రామ పంచాయితీ ఏర్పడిన నాటి నుండి గ్రామం వివిధ విభాగాల నుండి సమకూరే ఆదాయం కోల్పోయి గ్రామంలో అభివృద్ధి పనులు చేయడానికి,మౌళిక వసతులు కల్పనకు ఇంటి పన్నులు,కుళాయి పన్నులపైనే ఆధార పడవలసిన పరిస్దితి నెలకొంది.గ్రామంలో మండలానికి చెందిన మండల నాయకుల నిధుల కేటాయింపుతో కూటమి ప్రభుత్వం ఏర్పడే వరకు గ్రామంలో ప్రజలకు మౌలిక వసతులు,పారిశ్ధ్యు, అభివృద్ది పనులు నిర్వహించారని గ్రామస్దులు చెబుతున్నారు.కూటమ ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక పంచాయితీ రాజ్ వ్యవస్దలో సమూల మార్పులతో స్వర్ణ పంచాయితీ వ్యవస్దను తీసుకువచ్చి పల్లేలను ప్రగతి బాట పట్టిస్తోందని,అయితే గత రెండేళ్లుగా చేసిన అభివృద్ది పనుల బిల్లులు,పారిశుధ్య కార్మికుల జీతాల బిల్లులు జిల్లా పంచాయితీ అధికారి లాగిన్‌కు సి.ఎఫ్.ఎం.ఎస్ అప్‌లోడ్ చేసే విధానాన్ని ప్రవేశపెట్టిందని, ఈఏడాది ఏప్రిల్ 2 నాటికి సర్పంచ్‌ల పదవీకాలం ముగిసింది.2026 మార్చి నెల అప్పటి వరకు అప్పటి వరకు చెల్లిస్తున్న విధానాన్ని నిలిపివేశారు.దీంతో పారిశుధ్య కార్మికు ఏప్రిల్ నెల చివరి నండి జీతాలు లేక ఇబ్బందులు పడుతున్నారు.బిల్లులు చెల్లించక గుత్తే దారులు నిర్మాణపు పనులు నిలిపివేశారు.ఏప్రిల్ నెల నుండి ప్రభుత్వం ప్రత్యేక అధికారుల పాలనను ప్రవేశపెట్టింది.ప్రత్యేక అధికారులు మండలంలోని సగానికి పైగా గ్రామాలను సందర్శించిన జాడ లేదని పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు.ప్రత్యేక అధికారుల పాలనవల్ల ఒరిగిందేమిటని ప్రజలు పెదవి విరుస్తున్నారు.దీంతో గ్రామాల్లో పారిశుధ్య సమస్యలు తలెత్తుతున్నాయి.దోమలు, మురుగు సమస్యలతో గ్రామాలు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు.

# చిన్నారులకు గొంతు తడవాలంటే..నీరు తెచ్చుకోవాల్సిందే !




**ఏలూరు మే 25 పెన్‌పవర్ :**పెదపాడు ప్రాజెక్టు దెందులూరు సెక్టార్ చల్లచింతలపూడి 127 అంగన్ వాడీ కేంద్రంలో వాటర్ ఫిల్టర్ వినియోగంలో లేదు.కేంద్రంలో 14 మంది చిన్నారులు ఉన్నారు.వాటర్ ఫిల్లర్‌కు ట్యాంకు కు అనుసంధానం లేక పోవడంతో వేసవిలో కూడా చిన్నారులు ఇంటి వద్దనుండి బాటిళ్లలో నీరు తెచ్చుకోవల్సి పరిస్దితి ఏర్పడింది.ఫిల్డర్‌ను ఏర్పాటు చేసి రెండు సంవత్సరాలు గడుస్తున్నా సూపర్ వైజర్ పర్యవేక్షణ లేమి కారణంగా వాటర్ ఫిల్టర్ అందుబాటులోక తమ చిన్నారులకు ఇంటి వద్ద నుండే బాటిళ్లతో తాగునీరు పంపిస్తున్నామని చిన్నారుల తల్లి తండ్రులు వాపోతున్నారు.

## ఘనంగా అఖిల భారత ప్రజానాట్యమండలి

# 83 వ ఆవిర్భావ దినోత్సవం



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మే 25:** స్థానిక అంబల సూర్యరావు భవన వద్ద సోమవారం అఖిల భారత ప్రజానాట్య మండలి 83 వ ఆవిర్భావ దినోత్సవం జరిగింది. తొలుత ఆంధ్ర ప్రదేశ్ ప్రజానాట్యమండలి సీనియర్ కళాకారుని బి ఉమామహేశ్వరి ప్రజానాట్యమండలి పతాకావిష్కరణ చేశారు. ఉమామహేశ్వరి మాట్లాడుతూ మండలి వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లతానని ప్రతిన బూనారు. ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా కన్వీనర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్ష్మణరావు మాట్లాడుతూ 1943లో బొంబాయిలో ప్రారంభించిన అఖిల భారత ప్రజానాట్యమండలి దేశవ్యాప్తంగా స్వాతంత్రోద్యమంలో తన పాత్ర వహించిందన్నారు. సిద్ది రాజ్ కపూర్ ఏకే అబ్బాస్ ఏకే హంగల్ బాలరాజ్ సహాని డాక్టర్ గరికిపాటి రాజారావు సుంకర సత్యనారాయణ చదల వాడ కుటుంబరావు పెరుమాళ్లే వంటి ఎందరో మహానుభావులు నిర్బంధాలను ఎదుర్కొని కళా రంగ ద్వారా ప్రజలను చైతన్య పరచడంలో విశేష కృషి చేశారన్నారు. తూర్పుగోదావరి జిల్లాలో ప్రసాదు గురుమూర్తి, మండా సుబ్బా రెడ్డి రొంగల సూర్యనారాయణ జూనియర్ నాజర్ లాంటి ఎందరో కళాకారులు ఈ సంస్థలో పనిచేశారని లక్ష్మణరావు మాట్లాడారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి రాంబాబు సిపిఐ నగర కార్యదర్శి కొండల రావు ప్రజానాట్యమండలి నగర కార్యదర్శి ఎస్ నౌరోజీ సహాయ కార్యదర్శి భీష్మ నాగబాబు వైస్ ప్రెసిడెంట్ కానూరు పోతురాజు కమిటీ సభ్యుడు టేకు రామరాజు కే వై ఎఫ్ జిల్లా కార్యదర్శి త్రిమూర్తులు మహిళా సమైక్య కార్యదర్శి శ్రీమతి లావణ్య శెట్టి నాగమణి గౌరీ ఏఐటిసి జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ రామకృష్ణ, వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు కార్యక్రమానికి ముందు ప్రజానాట్యమండలి కళాకారులు గేయాలు ఆలపించారు.

## కమాండ్ కంట్రోల్ సెంటర్ పనితీరు అభినందనీయం

- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మే 25:** నగరంలో నిరంతర నిఘా, పారిశుధ్య చర్యలను సమర్థవంతంగా పర్యవేక్షించేందుకు నగరపాలక సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అత్యాధునిక కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ సోమవారం పరిశీలించి అభినందించారు. తెల్లవారుజాము నుంచి సీసీ కెమెరాలు, సాంకేతికత సాయంతో నగరంలోని వీధుల్లో జీవీపీల తొలగింపు, డ్రైనేజీ సమస్యల పరిష్కారం పారిశుధ్య కార్మికుల పనితీరును సమర్థవంతంగా పర్యవేక్షిస్తున్నదీ కమిషనర్ రాహుల్ మీనా డిప్యూటీ సీఎంకు వివరించారు. సీసీ కెమెరాలను కమాండ్ కంట్రోల్ రూమ్‌లకు అనుసంధానం చేయడం ద్వారా నగరంలోని ప్రతి కదలికను పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. పంచాయతీ రాజ్ శాఖలో కూడా ఇటువంటి వ్యవస్థను ఏర్పాటు చేసే దిశగా ఆలోచన చేస్తున్నామని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, నగరపాలక సంస్థ కమిషనర్ రాహుల్ మీనా, కమాండ్ కంట్రోల్ సెంటర్ ఇంచార్జి రవితేజ తదితరులు పాల్గొన్నారు.


## ఐఐటి తిరుపతితో ఏపీ నిట్ అవగాహన ఒప్పందం

- ఒప్పంద పత్రాలు మార్చుకున్న ఏపీ నిట్ ఇంచార్జ్ డైరెక్టర్, ప్రొఫెసర్ ఎన్.వి.రమణారావు, ఐఐటి తిరుపతి డైరెక్టర్, ప్రొఫెసర్ కె.ఎన్.సత్యనారాయణ




**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. మే 25:** నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్ (ఏపీ నిట్) ఐఐటి తిరుపతితో సోమవారం అవగాహన ఒప్పందం (ఎం.ఓ.యూ) చేసుకుంది. తిరుపతిలోని ఐఐటీలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఏపీ నిట్ ఇంచార్జ్ డైరెక్టర్, ప్రొఫెసర్ ఎన్.వి.రమణారావు, ఐఐటి తిరుపతి డైరెక్టర్, ప్రొఫెసర్ కె.ఎన్.సత్యనారాయణ అవగాహన ఒప్పందం పత్రాలపై సంతకాలు చేసి ఒకరికొకరు మార్చుకున్నారు. ఏపీ నిట్ డీన్ అకడమిక్, ఆచార్యులు, డాక్టర్ ఎన్.జయరామ్, ఐఐటి తిరుపతి డీన్ అకడమిక్ ఆచార్యులు, డాక్టర్ రామకృష్ణ సాయి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ నిట్ ఇంచార్జ్ డైరెక్టర్, ప్రొఫెసర్ ఎన్.వి.రమణారావు మాట్లాడుతూ ఏపీ నిట్ విద్యార్థుల భాగస్వామ్యాన్ని మరింతగా పెంచాలనే ఉద్దేశంతో ఈ అవగాహన ఒప్పందాన్ని చేసుకున్నామని తెలిపారు. నిట్ విద్యా సంస్థలో బీటెక్ ఆఖరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఐఐటి తిరుపతిలోని ఇంటిగ్రేటెడ్ పిహెచ్డిలో నేరుగా చేరవచ్చని తెలిపారు. అయితే బీటెక్ తృతీయ సంవత్సరానికి విద్యార్థి 8 సీజీపీఏ (గ్రేడ్ పాయింట్లు) సాదించాల్సి ఉంటుందని చెప్పారు. గేట్ ఎగ్జామ్ రాయకుండా ఎంటెక్ కోర్సులు చేయకుండానే బీటెక్ ఆఖరి సంవత్సరం విద్యార్థులు నేరుగా పరిశోధన రంగంలోకి అడుగు పెట్టేందుకు ఈ అవగాహన ఒప్పందం ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. పిహెచ్డిలో చేరిన విద్యార్థులు నాలుగేళ్లలోనే తమ పరిశోధనను పూర్తిచేసి పిహెచ్డి పట్టాను పొందవచ్చని చెప్పారు. ఏపీ నిట్ ఆచార్యులు, విద్యార్థులు, ఐఐటి తిరుపతి ఆచార్యులు, విద్యార్థులు సంయుక్తంగా కలిసి పనిచేయడానికి, ప్రాజెక్టుల విషయంలో ఒకరికొకరు భాగస్వామ్యం చేసుకునేందుకు, విద్యార్థులు ఒకరి ఆలోచనలను ఒకరు పంచుకునేందుకు ఈ అవగాహన ఒప్పందం ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. విద్యాపరంగాను, పరిశోధనల పరంగానూ రెండు విద్యా సంస్థలు సహకారాన్ని అందించుకుంటూ ముందుకెళ్లేందుకు ఈ ఒప్పందం చక్కటి వేదికలా నిలుస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఐఐటి తిరుపతి రిజిస్ట్రార్ తోపాటు పలువురు డీన్లు, విభాగాధిపతులు, ఆచార్యులు పాల్గొన్నారు.

# పీజీఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి




- ప్రతి సోమవారం వచ్చిన అర్జీలను సకాలంలో పరిష్కరించాలి
- జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, మే 25 :** పోలవరం జిల్లాలోని మారుమూల గ్రామాల ప్రజలకు సంబంధించిన సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని, వ్యక్తిగత సమస్యల దరఖాస్తులను స్వీకరించి కొన్ని సమస్యలను వెంటనే పరిష్కరిస్తూ, మరికొన్నింటికి పరిష్కార మార్గాలు అన్వేషించి సంబంధిత శాఖల అధికారులకు పంపిస్తున్నామని జిల్లా కలెక్టర్ కే దినేష్ కుమార్ తెలిపారు. సోమవారం రంపచోడవరంలోని ఐటీడీఏ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్--గ్రీవెన్స్) మరియు రెవెన్యూ క్లినిక్ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్, జిల్లా రెవెన్యూ అధికారి అంబేద్కర్ తో కలిసి కలెక్టర్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ వారం పీజీఆర్ఎస్ కింద 108 దరఖాస్తులు, రెవెన్యూ క్లినిక్‌కు 15 దరఖాస్తులు అందినట్లు తెలిపారు. ప్రతి సోమవారం అందిన అర్జీలను నిబంధనల ప్రకారం పరిష్కరించే బాధ్యత సంబంధిత శాఖాధిపతులపై ఉందన్నారు. ఆన్‌లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులపై కూడా సంబంధిత అర్జీదారులతో ఫోన్ ద్వారా మాట్లాడి అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. అర్జీదారులు సంతృప్తి చెందేలా సమస్యలను పరిష్కరించాలని, పీజీఆర్ఎస్‌కు వచ్చిన ప్రతి దరఖాస్తుకు 100 శాతం పరిష్కార మార్గం చూపించాలని అధికారులను ఆదేశించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులకు సక్రమంగా అందుతున్నాయా లేదా అన్న విషయంపై ఐవీఆర్ఎస్ కాల్స్ ద్వారా ఫీడ్‌బ్యాక్ సేకరించాలని, ప్రజలతో నిరంతరం సంబంధాలు కొనసాగించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు, పీజీఆర్ఎస్ సిబ్బంది, రెవెన్యూ శాఖ అధికారులు పాల్గొన్నారు.




## ప్రజలు ఛీకొట్టినా వైసిపి నైజం మారలేదు. ఎమ్మెల్యే బొలిశెట్టి



**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. మే 25:** జగన్ అవినీతి,అరాచక పాలనతో రాష్ట్రం సర్వనాశనం అయిందని ప్రజలు గ్రహించి వైసిపిని 11 స్థానాలకు పరిమితం చేశారని, ప్రజలు ఛీ కొట్టినా వైసిపి తప్పుడు నైజంమారటంలేదని శాసన సభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ విమర్శించారు. స్థానిక విడిది కార్యాలయం లో సోమవారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. 70 మంది లబ్ధిదారులకు రూ.36,46,237,00 ల విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గడిచిన సంవత్సరం పది నెలలలో మొత్తం 972 మంది లబ్ధిదారులకు రూ.6,51,88,474.00 లు విలువైన సీఎం సహాయనిధి చెక్కులను అందించామని తెలిపారు. అభివృద్ధిని అడ్డుకోవటమే ప్రధాన ఎజెండాగా వైసిపి నేతలు కూటమి ప్రభుత్వం పై విషప్రచారం చేస్తున్నారని అన్నారు. ప్రజలందరూ చంద్రబాబు పరిపాలన పట్ల సంతోషం వ్యక్తంచేస్తుంటే జగన్ సహించలేక తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. రాష్ట్రానికి భారీగా పరిశ్రమలు తీసుకువచ్చి అభివృద్ధితో పాటు యువత కు ఉద్యోగాలు, ఉపాధి కల్పించాలనే బృహత్తర లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారని వారికి ప్రజలు అండగా నిలవాలని కోరారు. ప్రజలందరికీ సకాలంలో మెరుగైన, ఆధునిక వైద్యం అందించేందుకు కూటమి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. వైద్యం కోసం పేదలు అప్పుల పాలు కాకుండా ముఖ్యమంత్రి సహాయనిధిని పెద్దఎత్తున అందిస్తున్నామని అన్నారు. ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో పైబోయిన ఎర్ర వెంకటరామయ్య, ద్వారకాతిరుమల అభివృద్ధి కమిటీ మెంబర్ కసిరెడ్డి మధురత, జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు,వర్తనపల్లి కాశి, పెంటపాడు మండలం జనసేన పార్టీ అధ్యక్షులు పుల్ల బాబి, తాడేపల్లిగూడెం రూరల్ మండలం అధ్యక్షుడు అడపా ప్రసాద్, పాలూరి వెంకటేశ్వరరావు, చాపల రమేష్, సజ్జ సుబ్బు, వాడపల్లి సుబ్బరాజు, బొద్దు సాయి, మద్దాల మణికుమార్, గద్దం నాని, నేలపాల దినేష్, పట్నాల రాంపండు, యాదవ్, గుడ్డుమోగుల సురేష్, పైబోయిన వైదేహి, నల్లగంచి రాంబాబు, చెరుకూరి సోమశేఖర్, కొవ్వూరి లక్ష్మారెడ్డి, పీతల బుచ్చిబాబు, రాష్ట్ర మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు షేక్ బాజీ, పాటూరి సత్యనారాయణమూర్తి, శనగన రాంబాబు, పుట్టా రమేష్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## తీరు మార్చుకో ప్రభాకర్ ... లేదంటే నీ నాలుక తెగిద్ది

**ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కోన శ్రీనివాస రావు**



**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. మే 25:** కులాలను బట్టి మతాలను బట్టి గతంలో పనులు చేసేవారు. కానీ నేడు అన్ని కులస్తులు మతాలవారు అన్ని తరహా పనులను చేస్తూ వస్తున్నారు. ఇతర దేశాల్లో దాక్కొని వ్యాపారవేత్త మరియు ప్రముఖ ఆర్యవైశ్యులు టీజీ వెంకటేష్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం ప్రభాకర్ రెడ్డి అలియాస్ పంచ్ ప్రభాకర్ కు తగదని రాష్ట్ర ఐవీఎఫ్ అధ్యక్షులు కోన శ్రీనివాస రావు ఓ స్థాయి మాస్ వార్నింగ్ ఇచ్చారు. ఎక్కడో అమెరికాలో ఉండి కుక్కలా మొరగడం, సంస్కారం మరచి వ్యంగ్యంగా మాట్లాడటం ఎంతో కాలం చెల్లదని, ఇప్పటికే సిబిఐ వారు నిన్ను పట్టుకునే పనిలో ఉన్నారని నువ్వు నోరు తగ్గించుకోకపోతే నీ నాలుక తెగుద్ది అని హెచ్చరించారు. దేశవ్యాప్తంగా ఆర్యవైశ్యులు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుంటారని అలా సేవ చేసే వారిని సైతం కులం పేరుతో దూషించడం సబబు కాదని అన్నారు. ప్రభుత్వాలు వస్తూ ఉంటాయి మారుతూ ఉంటాయి కానీ నువ్వు నమ్ముకున్న పార్టీలో ఎంతమంది ఇతర పార్టీల నుంచి రాలేదు. వారందరికీ మీ అధినేత గ్రీన్ కార్పెట్ వేయలేదా నీ వంటి వారు వల్ల మీ అధినేతకు, పార్టీకి చెడ్డ పేరు వస్తుందని నువ్వు, నీ అనుచరులు గుర్తించకపోవడం చాలా బాధాకరం. కులాల మధ్య చిచ్చు పెడతారు, మతాల మధ్య చిచ్చు పెడుతున్నారు, చివరకు మీ స్వలాభం కోసం ఆడవారిని సైతం వదలడం లేదే. వ్యక్తుల శరీర అవయవాలను వ్యంగ్యంగా పోలుస్తూ మాట్లాడావు. మీసాలు లేని నీవు రోషపు మాటలు మాట్లాడుతున్నావ్. నీకు దమ్ము ధైర్యం ఉంటే ఆంధ్రా వచ్చి ఇదే మాటలు మాట్లాడి నువ్వు అనుకున్న ప్లేస్ కి వెళ్ళు అప్పుడు నువ్వు మగాడు అని మేము గుర్తిస్తాం. ఇదే రీతిగా రానున్న కాలంలో మాట్లాడితే నీకు, నిన్ను సమర్థిస్తున్న వారికి, ముఖ్యంగా నువ్వు నమ్ముకున్న పార్టీ కి తీవ్రమైన నష్టం రాక తప్పదు అని కోన శ్రీనివాసరావు హితవు పలికారు. కుల, మతాల ధూషణ ను ఐ వి ఎఫ్ ప్రముఖులు ఖండించారు.

## గోపరాజుపాడు స్కూల్‌లో ఎన్రోల్మెంట్ డ్రైవ్





**పెన్ పవర్, ఉంగుటూరు మే 25**

ఉంగుటూరు మండలంలోని గోపరాజుపాడు ప్రాథమిక పాఠశాలలో ఎన్రోల్మెంట్ డ్రైవ్ ప్రధానోపాధ్యాయులు మందపాటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. డీఎల్పీఓ మరియు గోపరాజుపాడు ఎన్రోల్మెంట్ డ్రైవ్ స్పెషల్ ఆఫీసర్ వై. అమ్మాజీ, ఉంగుటూరు మండల విద్యాశాఖాధికారి-2 పయ్యావుల సాయిబాబు ఇంటింటికి తిరిగి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే కార్యక్రమాన్ని చేపట్టారు.

ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి-2 పయ్యావుల సాయిబాబు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో గుణాత్మక విద్య అందుతుందని తెలిపారు. అర్హత కలిగిన ఉపాధ్యాయులు విద్యార్థులకు చక్కని విద్యాబోధన చేస్తున్నారని చెప్పారు. అలాగే ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, షూస్, సాక్సులు, బెల్ట్, బ్యాగ్, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం ద్వారా రుచికరమైన ఆహారం, రాగి జావ, వేరుశనగ చిక్కీ, ఉచిత ఆరోగ్య పరీక్షలు మరియు మందులు ప్రభుత్వం అందజేస్తోందన్నారు.

స్పెషల్ ఆఫీసర్ వై. అమ్మాజీ మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఒక్కరు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ప్రభుత్వ బడులను పరిరక్షించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఉంగుటూరు హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు రాజా రవీంద్ర, ఎస్ఎంసీ చైర్మన్ ఇబ్బా రాంబాబు, అంగన్‌వాడీ టీచర్లు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## అలంకార ప్రాయంగా పశువుల నీటి తొట్టె లు




**చలనం లేని స్వర్ణ గ్రామ సిబ్బంది**



**వై రామవరం, పెన్ పవర్, మే 25:** మండు వేసవిలో పశువుల దాహార్తి కోసం ఏర్పాటుచేసిన నీటి తొట్టెలు చాలాచోట్ల అలంకారప్రాయంగా ఉన్నాయని స్వర్ణ గ్రామ పంచాయతీ సిబ్బంది పట్టించుకున్న దాఖలాలు లేవని పలువురు ఆరోపిస్తున్నారు.

పశువుల దాహార్తి కోసం నిర్మించిన నీటి తొట్టెలు గత సంవత్సరం ఏప్రిల్ నాటికే పూర్తయినట్లు వాటి గోడల మీద రాయడం జరిగిందని గ్రామస్తులు తెలిపారు. పల్లె పండుగ 2025 -26 ఆర్థిక సంవత్సరంలో 100 రోజుల ఉపాధి హామీ నిధులతో ఒక్కొక్క నీటి తొట్టిని నిర్మించడం జరిగిందని తెలిపారు. ఒక్కొక్క నీరు తోటి నిర్మాణానికి 38,401 రూపాయలు ప్రజాధనాన్ని ఉపయోగించారని పలువురు తెలిపారు. ప్రతి నీటి తొట్టెకు పైపులైన్ కనెక్షన్ ఇచ్చారు గాని నీటితో నింపలేదని ఆరోపిస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ కొరవడడంతో క్రింది స్థాయి సిబ్బంది నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తున్నారని స్థానికుల ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం వేసవి ఎండలు తీవ్రత కు మనుషులే చనిపోతున్నారని, మూగజీవాల పరిస్థితి చెప్పనలవి కాదని అంటున్నారు. కే. ఎర్రగొండ పంచాయతీ పరిధిలో ఉన్న రేగడిపాలెం, పెదవులెంపాడు గ్రామాలలో పశువుల నీటి తొట్టెలు నీరు లేకపోవడంతో అలంకారప్రాయంగానే ఉన్నాయని ఆయా గ్రామస్తులు తెలిపారు. రేగడి పాలెం గ్రామంలో నిర్మించిన పశువుల నీటితోట్టి నీరు లేకుండానే బీటలు వారి పోయిందని గ్రామస్తులు తెలిపారు. ఇకనైనా మండల స్థాయి అధికారులు స్పందించి స్వర్ణ గ్రామ సిబ్బందిని నీటిని నింపే విధంగా చర్యలు తీసుకోగలరు అని ఆయా గ్రామస్తులు కోరుచున్నారు.

# కాలుష్యరహిత గోదావరి పుష్కరాల నిర్వహణకు ప్రభుత్వం సంసిద్ధం




వేరు చేసే



**పేపర్ మిల్స్ వ్యర్థజలాలకు ప్రత్యామ్నాయం అవసరం**

**గోదావరి తీర కాలుష్యాన్ని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్**

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మే 25:**గోదావరి నదిలో కలిసే కాలుష్యకారక వ్యర్థాలు, జలాలు, వాటి నిర్వహణపై పూర్తిస్థాయి ఆడిట్ చేపట్టి నివేదిక ఇవ్వాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర ఉన్నత అధికారులు, తూర్పు గోదావరి జిల్లా అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు తీసుకున్న చర్యలు ఏమిటి భవిష్యత్తులో చేయబోయే పనుల పై స్పష్టమైన ప్రణాళికను సిద్ధం చేయలన్నారు. వచ్చే ఏడాది నిర్వహించనున్న గోదావరి పుష్కరాలను 'కాలుష్యరహిత గోదావరి' థీమ్ తో నిర్వహించడానికి కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని స్పష్టం చేశారు. నగర పర్యటనలో భాగంగా సోమవారం పవన్ కళ్యాణ్ స్థానిక పుష్కరాల ఘాట్ నుంచి కోటిలింగాల ఘాట్ వరకు పడవలో ప్రయాణించి గోదావరి జలాల కాలుష్యకారక ప్రాంతాలని పరిశీలించారు. ఈ సందర్భంగా చింతలమ్మ ఘాట్ వద్ద నల్లా ఛానల్ ద్వారా మురుగునీరు గోదావరిలోకి కలిసే ప్రాంతాన్ని పవన్ కళ్యాణ్ పరిశీలించారు. నది తీరంలో కాలుష్యం తీరును చూశారు. నీటిని ఎలా శుద్ధి చేస్తున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. వ్యర్థాలను విధానాన్ని చూశారు. గోదావరిలోకి రోజువారీ సుమారుగా 55 ఎం. ఎల్. డి. (మిలియన్ లీటర్స్ పర్ డే) మురుగు నీటిని శుద్ధి చేసే విధానం శాస్త్రీయంగా జరగాలన్నారు . మురుగు నీటిని నేరుగా గోదావరిలోకి వదలడం వల్ల జలాలు కలుషితం అవుతున్నాయనే ఫిర్యాదులు వస్తున్నాయని దీనిపై దృష్టి సారించాలన్నారు. గోదావరి పుష్కరాలకు ఖర్చు చేసే ప్రతి పైసాను ప్రజలకు ఉపయోగపడే, గోదావరి నది తీరాన్ని కాపాడే మంచి పనులకు ఉపయోగించుకోవాలన్నారు. మొదట కాలుష్యకారక అంశాలపై పూర్తిస్థాయి ఆడిట్ జరగాలని, ఎలా అధిగమిం చాలనే అంశాల పట్ల దృష్టి సారించవచ్చునన్నారు. కేంద్ర జల శక్తి శాఖ ఎన్.ఆర్. సి. పి. నిధులు రూ. 416 కోట్లలో రూ. 95 కోట్ల నిధులకు పరిపాలన అనుమతులు వచ్చాయన్నారు . ఈ నిధులతో కొత్త ట్రీట్మెంట్ ప్లాంట్లను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించాలన్నారు .

**పేపర్ మిల్ కాలుష్యంపై ఆరా..**

ఆంధ్ర పేపర్ మిల్స్ కాలుష్య జలాలు గోదావరిలోకి విడుదల పై పవన్ కళ్యాణ్ ఆరా తీశారు. రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్ కృష్ణయ్య ను వివరాలు అడిగారు. ప్రస్తుతం పేపర్ మిల్లు వ్యర్థాలను లంకల్లో విడిచి పెడుతున్నారని, ప్రత్యామ్నాయంగా కంపెనీ మరో ప్రాంతంలో శుద్ధి చేసేందుకు ఆలోచిస్తుందని ఆయన తెలియజేశారు. ప్రత్యామ్నాయ పనులు వేగంగా జరిగేలా చూడాలని, మరో శుద్ధి ప్లాంట్ నిర్మించుకునేలా యాజమాన్యానికి ఆదేశాలు ఇవ్వాలని ఉప ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. ట్రీట్మెంట్ ప్లాంట్ వద్దకు వెళ్లి వేరు చేస్తున్న వ్యర్థాలను సైతం చూశారు. వ్యర్థ జలాలను శుద్ధి చేయడానికి నూతన శాస్త్రీయ విధానాలు వస్తున్నాయని అప్డేట్ కావాలని అధికారులు సూచించారు.

ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తోపాటు మంత్రులు నాదెండ్ల మనోహర్ , కందుల దుర్గేష్ , శాసన మండలిలో ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్ , ఎమ్మెల్సీ సోము వీర్రాజు , ఎమ్మెల్యేలు ఆదిరెడ్డి వాసు , గోరంట్ల బుచ్చయ్య చౌదరి , బత్తుల బలరామకృష్ణ , నల్లమిల్లి రామకృష్ణారెడ్డి గారు, రాష్ట్ర పోలీసు హౌసింగ్ బోర్డ్ చైర్మన్ కళ్యాణం శివ శ్రీనివాస్ , అటవీ శాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే , జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి , ఎస్పీ నరసింహ కిషోర్ , రాజమండ్రి నగర పాలక సంస్థ కమిషనర్ రాహుల్ మీనా , తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి కాలుష్య నివారణకు అంతర్ జిల్లా టాస్క్ ఫోర్స్ ఏర్పాటు



- **రూ.100 కోట్ల బడ్జెట్ కేటాయింపు**
- **ఆరు నెలల్లో నదిలో మార్పు రావాలి**
- **హడావుడి పనులతో భక్తుల ప్రాణాలతో చెలగాటమొద్దు**
- **పుష్కరాల ఏర్పాట్లలో 6 జిల్లాల పంచాయతీలను భాగస్వామ్యం చేయాలి**
- **జీవ నదులను మృత నదులుగా మారిస్తే భవిష్యత్తు ఉండదు**
- **గోదావరి నది కాలుష్యం, పుష్కరాల సన్నద్ధతపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమీక్ష సమావేశం**

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మే 25:** మానవుల దాహం తీర్చి జీవితాన్ని ఇచ్చే పవిత్రమైన జీవ నదులను మానవులే చేతులారా చంపేస్తూ, వాటిని మృత నదులుగా మారుస్తున్నామని ఉప ముఖ్యమంత్రి, పర్యావరణ, అటవీ శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు. నదుల పట్ల ప్రజలకున్న నిర్లక్ష్యం ఇలాగే కొనసాగితే భవిష్యత్తు తరాలకు తాగు నీరు దొరకడమే కష్టమవుతుందని హెచ్చరించారు. భగవంతుడు ప్రసాదించిన నీటిని ఇష్టారాజ్యంగా కలుషితం చేస్తూ, మళ్లీ అదే తాగునీటి కోసం జలజీవన్ మిషన్ అంటూ కోట్ల రూపాయలు ఖర్చు పెట్టే పరిస్థితికి స్వస్తి చెప్పాలన్నారు.కాలుష్య నియంత్రణ చర్యలకు రూ.100 కోట్లు బడ్జెట్...

గోదావరి ప్రవహించే ఆరు జిల్లాల పరిధిలో కాలుష్య నియంత్రణ చర్యల కోసం పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ద్వారా రూ.100 కోట్ల ప్రత్యేక బడ్జెట్ను కేటాయిస్తున్నామన్నారు. కాలుష్యాన్ని అరికట్టడానికి పీసీబీ ఆధ్వర్యంలో ఒక పటిష్టమైన అంతర్ శాఖల (జిల్లా) టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. గోదావరి పరివాహక ప్రాంతాల్లోని కాలుష్యాన్ని నివారించడానికి ప్రత్యేకంగా అంతర్ జిల్లా టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయి సమస్యలను గుర్తించి, వాటికి శాశ్వత పరిష్కారించే విధంగా టాస్క్ ఫోర్స్ పని చేయాలన్నారు. టాస్క్ ఫోర్స్ ఇచ్చే నివేదికలు, సూచనలు క్షేత్ర స్థాయిలో వేగంగా అమలు జరిగేలా పర్యవేక్షణ కమిటీ ఉండాలని స్పష్టం చేశారు. నదుల రక్షణకు ఈరోజు నుంచే యాక్షన్ ప్లాన్ అమలు చేయాలని, వచ్చే ఆరు నెలల్లో నదుల్లో స్పష్టమైన మార్పు కనిపించాలని ఆదేశించారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో గోదావరి నది కాలుష్యం, పుష్కరాల సన్నద్ధతపై పీసీబీ, అటవీ-పర్యావరణ శాఖ, పంచాయతీరాజ్ ఉన్నతాధికారులు, జిల్లా అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహిశీచారు. ఈ సమీక్ష లో మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ ప్రజలు తాగే పవిత్రమైన గోదావరి నీటిలోనే ఇళ్ల నుంచి వచ్చే మురుగునీటిని వదిలేస్తూ నదిని తీవ్రంగా అపవిత్రం చేస్తున్నామన్నారు. నది కలుషితం, కాలువలు, ఉపనదులు వ్యర్థాలను నదిలో కలుస్తున్నాయి అనే వాటిపై తక్షణమే క్షేత్రస్థాయి పరిశీలన జరపాలన్నారు. నది తీవ్రంగా కలుషితమవుతున్న ప్రధాన కేంద్రాలను గుర్తించి, తక్షణమే 'పొల్యూషన్ ఆడిట్' నిర్వహించాలన్నారు. నదిలోకి మురుగు నీరు, రసాయనాల నీటి నమూనాలను సేకరించి ల్యాబొరేటరీ పరీక్షలకు పంపాలన్నారు. నదీ తీరాలను, జీవ నదులను కాపాడుకోకపోతే భవిష్యత్తు తరాలకు మనుగడే ఉండదన్నారు .ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'మిషన్ ఫర్ క్లీన్ గోదావరి' వంటి పథకాలు కేవలం ఆర్భాటాలకే పరిమితమయ్యాయని, క్షేత్రస్థాయిలో సరైన విధానం లేకపోవడం వల్లే ఆశించిన ప్రయోజనం దక్కడం లేదన్నారు.

హడావుడి పనులతో పుష్కర
పనులు చెయ్యొద్దు...

పుష్కరాలు దగ్గరకు వచ్చాక హడావుడిగా టెండర్లు పిలిచి, నాణ్యత లేకుండా తాత్కాలికంగా ఘాట్లు, కట్టడాలు కూలిపోయి భక్తులు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు.గతంలో అలాంటి సంఘటనలు చూశామని, అలాంటి దారుణమైన బ్రాండ్ ఆంధ్రప్రదేశ్కు వద్దని , ప్రణాళికాబద్ధంగా, చిత్తశుద్ధితో పనులు చేయాలన్నారు. భక్తులు పవిత్ర భావంతో పుష్కర స్నానానికి వస్తారని ఘాట్లలో మురికి నీళ్లలో స్నానం చేయడం ప్రభుత్వానికే అవమానన్నారు.గోదావరి పుష్కరాలు రాజమండ్రే అనే భావన నుంచి బయటకు వచ్చి గోదావరి ప్రవహిస్తున్న ఆరు జిల్లాలకు సంబంధించిన అన్ని పంచాయతీ లను భాగస్వాములు చేయాలన్నారు. గత పుష్కరాలకు 4.6 కోట్ల మంది భక్తులు వస్తే, ఈసారి దాదాపు 10 కోట్ల మంది వస్తారని అంచనా ఉందని తగ్గట్లు ఏర్పాట్లు ఉండాలన్నారు. గోదావరి పుష్కరాలను దేశం మొత్తం రాష్ట్రం వైపు తిరిగి చూసేలా ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా అరికట్టాలన్నారు. రాజమండ్రిలోనే కాకుండా గోదావరి ప్రవహించే ఆరు జిల్లాలలో ఏడాదిపాటు ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలన్నారు. పుష్కరాల నాటికి నదీ తీరాల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కనిపించకూడదని, ప్రత్యేకంగా ఏర్పాటైన ఎన్విరాన్మెంటల్ టాస్క్ఫోర్స్ రాబోయే ఏడాది కాలంలో ప్లాస్టిక్ను పూర్తిగా నిర్మూలించేలా, తగిన ప్రత్యామ్నాయాలను కఠినమైన చర్యలు చేపట్టాలన్నారు.

కాలుష్య నియంత్రణ చర్యలకు

ఆరు జిల్లాల అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు భాగస్వాములుగా కలిసి పనిచేస్తారన్నారు. కొన్ని పరిశ్రమల రసాయన వ్యర్థాలు నేరుగా గోదావరి నదీపాయల్లో కలుస్తున్నాయని, దీనిపై ఈ టాస్క్ ఫోర్స్ నిఘా పెట్టి క్షేత్రస్థాయిలో పరిశీలిస్తుందన్నారు.

గోదావరి పుష్కరాలకు సుమారు 10 కోట్ల మంది భక్తులు వస్తారని రద్దీని తట్టుకోవడానికి పుష్కర ఏర్పాట్లను రాజమహేంద్రవరంతోపాటు గోదావరి పరిసర గ్రామాల్లోని ఘాట్లను తీర్చిదిద్దాలని నిర్ణయించామన్నారు. ఆరు జిల్లాల పరిధిలో ప్రాధాన్యత కలిగిన 285 గ్రామ పంచాయతీలను అధికారులు గుర్తించారన్నారు. ఈ గ్రామాల్లోని పుష్కర ఘాట్లను సుందరంగా తీర్చిదిద్దుతామ న్నారు.ఇందుకోసం ఆయా పంచాయతీలకు ప్రత్యేకంగా నిధులను కేటాయిస్తామని, భక్తుల వసతి కోసం గ్రామాల్లోని ఇళ్లలోనే 'హోం స్టే' సౌకర్యాలను కల్పిస్తామన్నారు. పుష్కరాల పనులు, పర్యాటకులవల్ల స్థానిక ప్రజలకు ఉపాధి , గ్రామాలు ఆర్థికంగా బలోపేతం అవుతాయన్నారు.

గోదావరి నదీ పాయల్లో కాలుష్యంతోపాటు ప్లాస్టిక్ వ్యర్థాలు ఎక్కువగా కనబడుతున్నాయనీ , ప్లాస్టిక్ ఫ్రీ రాజమండ్రి పేరిట అవగాహనా కార్యక్రమం ప్రారంభిస్తున్నామన్నారు. ఉభయ గోదావరి జిల్లాల ప్రజలు ప్లాస్టిక్ ఫ్రీ నినాదాన్ని ముందుకు తీసుకువెళ్లాలన్నారు . పర్యావరణ పరిరక్షణలో భాగంగా కృష్ణా, గోదావరి నదులను శుభ్ర పరిచే బాధ్యత తీసుకుంటామన్నారు. పుష్కరాలు వచ్చే వరకు ప్రతి రెండు వారాలకు ఒకసారి కాలుష్యంతోపాటు, అభివృద్ధి పనులపైనా సమీక్ష నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్, శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఆదిరెడ్డి శ్రీనివాస్ బత్తుల బలరామకృష్ణ , నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి, వేగుళ్ల జోగేశ్వరరావు, శాసన మండలి సభ్యులు సోము వీర్రాజు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే, పంచాయతీ రాజ్ కమిషనర్ కృష్ణతేజ, కలెక్టర్ కీర్తి చేకూరి, కాలుష్య నియంత్రణ మండలి ఉన్నతాధికారులు పాల్గొన్నారు

# మానవ హక్కుల పరిరక్షణ సమితి చైర్ పర్సన్ ఖండవల్లి లక్ష్మి ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మే 25:** బడుగు, బలహీన వర్గాల పాలిట పెన్నిధి, హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఆంధ్ర, తెలంగాణ) మహిళా చైర్ పర్సన్, టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా సెక్రటరీ, ఆల్ ఇండియా షెడ్యూల్డ్ కులాల రాష్ట్ర మహిళా విభాగం ప్రెసిడెంట్ డాక్టర్ ఖండవల్లి లక్ష్మి జన్మదిన వేడుకలు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య సోమవారం ఘనంగా జరిగాయి. స్థానిక దివాన్ చెరువు గ్రామంలో ఖండవిల్లి లక్ష్మి నివాసానికి రాజకీయ పార్టీల నాయకులు, క్రైస్తవ మత పెద్దలు, పాస్టర్లు ఆమెకు పుష్పగుచ్ఛాలు అందచేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాజానగరం అన్న క్యాంటీన్లో డాక్టర్ ఖండవిల్లి లక్ష్మి ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజానగరం మాజీ ఎమ్మెల్యే, సిఎం కార్యక్రమాల సమన్వయకర్త పెందుర్తి వెంకటేష్ తనయుడు పెందుర్తి అభిరామ్ విచ్చేసారు. అనంతరం ఆమె నివాసం వద్ద బిలీవర్స్ ఈస్ట్రన్ చర్చ్ ఫాస్టర్లు కె.రాజు, ప్రశాంత్, చినబాబు, కె.విజయకుమార్, పరంజ్యోతి, రక్షణానందం, క్రిస్టఫర్ , ఆరే రాము, నేను రాలేదు ప్రార్ధనలు చేసి సన్మాన పత్రం అందచేసారు. ఫాస్టర్లు మాట్లాడుతూ , మానవతా వాదిగా ఖండవిల్లి లక్ష్మి సమాజంలో అన్యాయానికి గురవుతున్న అభాగ్యులకు అండ గా నిలబడి సహాయ సహకారాలు అందిస్తున్నా రన్నారని కొనియాడారు. రాజకీయంగా ఎం ఎల్ ఎ పదవి దక్కాలని ఆకాంక్షించారు. ఖండవిల్లి లక్ష్మి మాట్లాడుతూ తన పట్ల అభిమానులు చూపిన



వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఆమెకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో రాజానగరం, కోరుకొండ, సీతానగరం, రాజమండ్రి సిటీ నుంచి ఎంఆర్పి ఎస్ , దళిత వివిధ సంఘాల నాయకులు, పాల్గొన్నారు

# కంబాల సైన్యం సోషల్ మీడియా పోస్టులపై రాజకీయ వర్గాల్లో చర్చ

**బీజేపీ అంతర్గత వ్యవహారాలపై కొత్త చర్చకు దారితీసిన పోస్టులు**

**గోకవరం, పెన్ పవర్, మే 25 :**గోకవరం వేదికగా ఇటీవల సోషల్ మీడియా "కంబాల సైన్యం" పేరుతో వెలువడుతున్న పోస్టులు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వ పథకాలపై విమర్శాత్మక వ్యాఖ్యలు ఉన్నట్లుగా ప్రచారం జరుగుతుండటంతో, వాటి వెనుక ఉన్న ఉద్దేశాలపై పలు వర్గాలు ఆసక్తిగా గమనిస్తున్నాయి.

గతంలో ప్రముఖ ఆధ్యాత్మిక వేత్తగా గుర్తింపు పొందిన విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు, 2024 డిసెంబర్లో భారతీయ జనతా పార్టీలో చేరిన విషయం తెలిసిందే. అప్పటి రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు, ప్రస్తుతం రాజమహేంద్రవరం పార్లమెంట్ సభ్యురాలు అయిన దగ్గుబాటి పురందేశ్వరి సమక్షంలో ఆయన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.

రంపచోడవరం, జగ్గంపేట, రాజానగరం, రాజమండ్రి రూరల్ ప్రాంతాల్లో ఆధ్యాత్మిక వేత్తగా కంబాలకు ఉన్న ప్రజాదరణతో పాటు, ఆయన అనుచర వర్గం కూడా బలంగా ఉన్నట్లు రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. అయితే పార్టీ కార్యక్రమాలు, స్థానిక నాయకత్వం, కమిటీ వ్యవహారాలపై సోషల్ మీడియాలో వస్తున్న పోస్టులు మాత్రం ఇప్పుడు కొత్త చర్చకు దారితీస్తున్నాయి.

ఇటీవల జగ్గంపేట నియోజకవర్గానికి సంబంధించిన కొన్ని కమిటీలను బీజేపీ అధిష్టానం ప్రకటించగా, వాటిపై సోషల్ మీడియా వేదికగా అభ్యంతరాలు వ్యక్తమయ్యాయనే ప్రచారం జరిగింది. ఆ తరువాత కూడా "కంబాల సైన్యం" పేరుతో వివిధ పోస్టులు వెలువడటం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.

అయితే ఈ పోస్టులు అధికారికంగా కంబాల వర్గానివేనా..? లేక సోషల్ మీడియాలో ప్రచారం కోసం ఎవరో నిర్వహిస్తున్న అకౌంట్లవా..? అనే అంశంపై స్పష్టత లేకపోవడం గమనార్హం. ఇదే సమయంలో పార్టీ క్రమశిక్షణ, సోషల్ మీడియా వ్యవహారాలపై బీజేపీ అధిష్టానం ఎలా స్పందిస్తుందనే అంశం కూడా రాజకీయ వర్గాల్లో ఆసక్తిగా మారింది.

ఇక మరోవైపు, కంబాల చుట్టూ ఉన్న కొంతమంది వ్యక్తుల వ్యవహారశైలి కారణంగా అనవసర వివాదాలు ఏర్పడుతున్నాయనే ప్రచారం కూడా జరుగుతోంది. సరైన రాజకీయ వ్యూహం, సమన్వయం లేకుంటే భవిష్యత్తులో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని కొందరు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

మొత్తంగా సోషల్ మీడియాలో జరుగుతున్న ఈ పరిణామాలు స్థానిక రాజకీయాల్లో కొత్త చర్చకు దారితీయగా, దీనిపై సంబంధిత వర్గాలు ఎలా స్పందిస్తాయో వేచి చూడాల్సి ఉంది.

# గోదావరి - కావేరి నదుల అనుసంధానం వెనుక బిజెపి కుట్ర

**ఈ ప్రతి పాదనలతో ఆంధ్రరాష్టం ఏడారి**

**రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ అధ్యక్షులు మేడా శ్రీనివాస్**



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మే 25:**దేశం లో గోదావరి, కావేరి నదులను అనుసంధానం చేసి కర్ణాటక రాజకీయాలను మోదీ ప్రభుత్వం వైపు తిప్పుకోవడానికి బిజెపి కుట్ర చేస్తున్నదని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (అర్పిసి)వ్యవస్తాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ ఆరోపించారు.

పలు ముఖ్యమంత్రుల బలహీనతలే రాజకీయ అస్త్రంగా మోదీ మార్కు రాజకీయం నడుస్తుందని మేడా శ్రీనివాస్ అన్నారు. రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (అర్పిసి) ప్రధాన కార్యాలయంలో జరిగిన పార్టి సమావేశంలో అర్పిసి సీనియర్ సెక్యులర్ మేడిచర్ల శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా మేడా మాట్లాడుతూ, గోదావరి , కావేరి నదులు అనుసంధానంతో ఆంధ్రప్రదేశ్ , తెలంగాణా రాష్ట్రాలకు జరిగే మేలుపై శాస్త్రీయ చర్చ జరగాలన్నారు. రాజకీయ ప్రయోజనాలే లక్ష్యంగా రెండు తెలుగు రాష్ట్రాల జనవనరుల భవిష్యత్ ను మోదీ రాజకీయాలు సాగిస్తున్నారన్నారు. నదులు అనుసంధానం జరిగితే స్థానిక రాష్ట్రాలకు నష్టం లేకుండా ఇతర రాష్ట్రాలకు ప్రయోజనం వుండాలన్నారు. పోలమూరు , రంగారెడ్డి ఎత్తి పోతలు, పోలవరం, నల్లమల సాగర్ అనుసంధాన ప్రాజెక్ట్ లకు రెండు తెలుగు రాష్ట్రాలు పరిష్కరించుకోవాలన్నారు. కొత్త ప్రతిపాదన తీసుకొచ్చిన కేంద్ర జల సంఘం గోదావరి - కావేరి అనుసంధానం అంటు రెండు ప్రతిపాదనలు తెరపైకి తెచ్చిన కేంద్ర ప్రభుత్వ వైఖరి అనేక అనుమానాలకు తావు ఇస్తుందన్నారు. మోదీ రాజకీయాలకు ప్రపంచ ప్రైవేట్ , కార్పొరేట్ దిగ్గజాలు కొమ్ము కాస్తున్నాయని దేశానికి తీవ్ర మైన నష్టం చేస్తున్నారన్నారు . .

మొదటి ప్రతిపాదనగా తెలంగాణా లోని సమ్మక్క , సారక్క బేరేజి నుంచి కావేరి వరకు గోదావరి జలాలను అనుసంధానం. పోలవరం నుంచి బనకచర్ల మరో అనుసంధానం .రెండవ ప్రతిపాదనగా పోలవరం నుండి కావేరి ఆనకట్ట వరకు నదుల అనుసంధానం ఇందులో 123 టి ఎమ్ సి ల నికర జలాలు తమిళనాడుకు కావేరి అనుసంధానంలో కేటాయింపులు చూపిన 41 టి ఎమ్ సి లు కలిపి 164 టి. ఎమ్ సి. లు పోలవరం నుండి మళ్ళించే లా ప్రణాళికలో గల కుట్రలో ప్రధాన బాగమ న్నారు. అదే సమయంలో సమ్మక్క సారక్క బ్యారేజి నుంచి నాగార్జున సాగర్ వరకు 45 టి ఎమ్ సి లు సాగర్ లో కలపకుండా జలాలు తరలించి తెలంగాణా రాష్టం వాడుకునే విధంగా మరో ప్రతిపాదన తో రెండు తెలుగు రాష్ట్రాలు భవిష్యత్తులో నీటి యుద్దాలు జరుగుతాయని విమర్శించారు. కేంద్ర జల సంఘం తీసుకొచ్చిన రెండు కొత్త ప్రతిపాదనలు పై నిపుణులతో చర్చ జరిపించక పొతే ఆంధ్రప్రదేశ్ నీటి ఏద్దడితో ఎడారిగా మారు తుందన్నారు.పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం వృధాగా ఆవుతుం దన్నారు . కృష్ణా గోదావరు లు ఎక్కువ శాతం ఎండిపోయని , కృష్ణా నదికి ఎక్కువ శాతం గోదావరి జాలాలే ఆధారంగా మారాయన్నారు . కేంద్ర జల సంఘం కొత్త ప్రతిపాధనలను రెండు తెలుగు రాష్ట్రాలు ఐఖ్యతతో ఎదుర్కొక పొతే తెలంగాణా రైతంగం తీవ్రంగా నష్ట పోతుందని గుర్తుచేస్తున్నారు . ఆంధ్ర రాష ప్రజలు , రైతులు నీటి సమస్యలతో కట కట లాడి పోయే ప్రమాద పరిస్థితులు వెంబడిస్తాయాన్నారు . తెలంగాణా , ఆంధ్రప్రదేశ్ ప్రజలు రెండు తెలుగు రాష్ట్రాల భవిష్యత్ ను కాపాడుకోవటాని ఉమ్మడి కార్యాచరణ లకు సిద్దపడాలని అర్పిసి అధ్యక్షులు మేడా శ్రీనివాస్ పిలుపునిచ్చారు .ఈ సమావేశంలో అర్పిసి సెక్యులర్స్ ఎమ్. డి హుస్సేన్, దుడ్డే త్రినాద్ , గుడ్ల సాయి దుర్గా ప్రసాద్ , బసా సోనియా , దోషి నిషాంత్ , ముప్పన రమేష్ , మాసా లక్ష్మి , చల్లా శివ దుర్గా రావు , మాసా ప్రమీల, దోషి సుజల్ , నాగూరి సింహాచలం, మాసా అప్పాయమ్మ, చల్లా అఖిల్ , తదితరులు పాల్గొన్నారు .

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District, Andhrapradesh -533003 Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com

# బయోస్పియర్ రిజర్వ్ వెనుక 16 సంవత్సరాల కష్టం

**తిరుపతి, మే 25, పెన్ పవర్:** మానవ మనుగడ సాఫీగా సాగాలన్నా, పర్యావరణ సమతుల్యత దెబ్బతినకుండా ఉండాలన్నా జీవవైవిధ్యం ఎంతో అవసరం. మనకు కావాల్సిన స్వచ్ఛమైన గాలి, నీరు, ఆహారం అన్నీ ప్రకృతి నుంచే లభిస్తాయి. కానీ, పెరుగుతున్న కాలుష్యం, అడవుల నరికివేత, వాతావరణ మార్పుల వల్ల ఎన్నో అరుదైన జీవజాతులు నేడు అంతరించిపోయే ప్రమాదంలో పడ్డాయి. ఈ నేపథ్యంలో 'ప్రకృతిని రక్షించుకోవడం అంటే.. మనల్ని మనం కాపాడుకోవడమే' అనే ఉద్దేశంతో శేషాచలం అడవుల ప్రాధాన్యతపై ప్రత్యేక కథనం."ఇండియన్ స్టేట్ ఆఫ్ ఫారెస్ట్ ఇటీవల విడుదల చేసిన నివేదిక ప్రకారం.. తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) పరిధిలోని శేషాచలం అటవీ ప్రాంతం ఏకంగా 89.40 శాతం పచ్చదనంతో అలరారుతోంది. అడవుల అద్భుత నిర్వహణలో ఈ ప్రాంతం దేశంలోనే అత్యుత్తమ స్థానంలో నిలిచినట్లు ఐఎస్ఎఫ్ఆర్ స్పష్టం చేసింది.జీవవైవిధ్యాన్ని కాపాడుకోవడంలో ప్రజలు భాగస్వాములు కావాలి. అడవులు, వన్యప్రాణుల రక్షణలో అటవీశాఖకు సహకరించినప్పుడే మానవ మనుగడకు భరోసా కలుగుతుంది. జీవవైవిధ్య క్షీణతను అడ్డుకోవడం అనేది ఒక్కరితో సాధ్యమయ్యే పని కాదు, అది సమస్త మానవాళి ఉమ్మడి కర్తవ్యం. పర్యావరణ పరిరక్షణ కోసం క్షేత్రస్థాయిలో మనం చేసే ప్రతి చిన్న ప్రయత్నమూ అమూల్యమైనదే.శేషాచలం అడవులు దక్షిణ భారతదేశంలోనే అత్యంత ముఖ్యమైన జీవవైవిధ్య హాట్ స్పాట్ గా గుర్తింపు పొందాయి. ఈ అడవుల ప్రత్యేకతలు క్రింది విధంగా ఉన్నాయి. తూర్పు కనుమలలో భాగమైన ఈ ప్రాంతాన్ని 2010లో యునెస్కో 'బయోస్పియర్ రిజర్వ్'గా ప్రకటించింది. ఇది ఉమ్మడి చిత్తూరు, కడప జిల్లాల్లో కలిపి దాదాపు 4,756 చదరపు కిలోమీటర్ల పరిధిలో విస్తరించి ఉంది. ఇందులో శ్రీవేంకటేశ్వర జాతీయ అభయారణ్యం కూడా ఉంది. ప్రపంచంలో

మరెక్కడా లభించని, అంతరించిపోతున్న అరుదైన ఎర్రచందనం వృక్షాలకు ఈ అడవులు నిలయంగా ఉన్నాయి. అలాగే ఇక్కడ దాదాపు 1,500 జాతుల వనమూలికలు (ఔషధ మొక్కలు) ఉన్నాయి. అంతరించిపోతున్న అరుదైన వన్యప్రాణులైన దేవాంగ పిల్లి (స్లెండర్ లోరిస్), బంగారు బల్లి, ఎలుక జింక (మౌస్ డీర్), బెట్టు ఉడుత వంటి జీవులకు ఈ అడవులు ఆవాసంగా మారాయి. వీటితో పాటు 178 నుండి 215 విభిన్న రకాల పక్షి జాతులు ఇక్కడ జీవిస్తున్నాయి.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పో. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# జూన్ నుంచి అందుబాటులోకి భోగాపురం ఎయిర్ పోర్టు

**శ్రీకాకుళం, మే 25, పెన్ పవర్:** ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల కల అయిన భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం త్వరలోనే అందుబాటులోకి రానుంది. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు సంబంధించిన పనులను అత్యంత వేగంగా పూర్తి చేసి, జూన్ నెలాఖరు నాటికి విమానాశ్రయాన్ని సిద్ధం చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. జూన్‌లో ఎయిర్‌పోర్టు పనులు ముగియనుండటంతో, జులై నుంచి ఇక్కడి నుంచి అధికారికంగా విమాన సర్వీసులు ప్రారంభం కానున్నాయిఎయిర్‌పోర్టు ప్రారంభానికి ముందే అంతర్జాతీయ విమానయాన సంస్థలు భోగాపురం నుంచి సర్వీసులు నడిపేందుకు ఆసక్తి చూపిస్తున్నాయి. ఇందులో భాగంగా సింగపూర్ ఎయిర్‌లైన్స్ అనుబంధ చౌక ధరల విమానయాన సంస్థ కీలక ప్రకటన చేసింది. ఈ ఏడాది జులై 8వ తేదీ నుంచే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి తమ విమాన సర్వీసులను నడుపుతామని సదరు సంస్థ అధికారికంగా వెల్లడించింది. దీనితో ఎయిర్‌పోర్టు ప్రారంభమైన తొలి రోజుల్లోనే ఉత్తరాంధ్రకు సింగపూర్‌తో అంతర్జాతీయ కనెక్టివిటీ లభించనుంది.భోగాపురం విమానాశ్రయం అందుబాటులోకి రావడం వల్ల విజయనగరం, విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాల ప్రజలకు అంతర్జాతీయ ప్రయాణాలు మరింత సులభతరం కానున్నాయి. విశాఖపట్నం ఐటీ, ఫార్మా రంగాలు మరింత వృద్ధి చెందడానికి, పర్యాటక రంగం విస్తరించడానికి ఈ ఎయిర్‌పోర్టు కీలక మైలురాయిగా మారనుంది. గడువులోగా పనులన్నీ పూర్తి చేసి జులైలో విమానాలను పరుగులు పెట్టించడానికి కూటమి ప్రభుత్వం అన్ని రకాల చర్యలను ముమ్మరం చేసింది. ఉత్తరాంధ్రలోని ఫార్మా, ఆక్వా, ఐటీ ఉత్పత్తులను విదేశాలకు ఎగుమతి చేయడానికి వీలుగా ఇక్కడ ఒక భారీ అంతర్జాతీయ కార్గో టెర్మినల్ ను కూడా ఏర్పాటు చేస్తున్నారు.కాగా ఈ విమానాశ్రయాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో జీఎంఆర్ విశాఖపట్నం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్ సంస్థ నిర్మిస్తోంది. ఎయిర్‌పోర్ట్ మొదటి దశ పూర్తి కాగానే, ఇక్కడి నుంచి ఏడాదికి సుమారు 60 లక్షల మంది ప్రయాణికులు ప్రయాణించేలా వసతులు కల్పిస్తున్నారు. ఇక్కడ నిర్మిస్తున్న రన్‌వే పొడవు సుమారు 3.8 కిలోమీటర్లు. దీనివల్ల ప్రపంచంలోనే అతిపెద్ద ప్రయాణీకుల విమానమైన ఎయిర్‌బస్ ఏ380 లాంటి జంబో జెట్ విమానాలు కూడా ఇక్కడ సులభంగా ల్యాండ్ అవ్వగలవు.

**జూలై నుంచి సింగపూర్ కు**

ఉత్తరాంధ్ర ప్రజలు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభానికి వేగంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇప్పటికే నిర్మాణ పనులు చివరి దశకు చేరుకోగా, మరికొన్ని వారాల్లోనే ఈ ఎయిర్‌పోర్ట్ ప్రజలకు అందుబాటులోకి రానుందనే వార్త ప్రాంత ప్రజల్లో ఉత్సాహాన్ని పెంచుతోంది. జూలై తొలి వారంలోనే విమానాశ్రయాన్ని అధికారికంగా ప్రారంభించే అవకాశాలు ఉన్నాయని సమాచారం.ఈ ప్రాజెక్ట్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా జూలై 5న ప్రారంభించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఆ తర్వాత జూలై 8 నుంచి పూర్తి స్థాయిలో విమాన సర్వీసులు ప్రారంభమవుతాయని అధికారులు భావిస్తున్నారు. ఇప్పటికే పలు విమానయాన సంస్థలు తమ కార్యకలాపాలను భోగాపురం నుంచి ప్రారంభించేందుకు అంతర్గతంగా ఏర్పాట్లు చేసుకుంటున్నాయని చెబుతున్నారు.ఈ విమానాశ్రయానికి స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు పేరు పెట్టడం ప్రత్యేకతగా మారింది. జూలై 4న అల్లూరి జయంతి ఉండటంతో, మరుసటి రోజే విమానాశ్రయం ప్రారంభం జరగడం ఉత్తరాంధ్ర ప్రజలకు భావోద్వేగపూరితమైన అంశంగా మారుతోంది. ఒకవైపు అల్లూరికి ఘన నివాళి, మరోవైపు ప్రాంత అభివృద్ధికి భారీ అడుగు అనే భావన ప్రజల్లో కనిపిస్తోంది. భోగాపురం ఎయిర్‌పోర్ట్ ప్రారంభం తర్వాత విశాఖపట్నం విమానాశ్రయం భవిష్యత్తుపై కూడా చర్చ సాగుతోంది. ప్రస్తుతం ఉన్న విశాఖ ఎయిర్‌పోర్ట్ నేవీ ఆధీనంలోని ప్రాంతంలో ఉండటంతో విస్తరణకు పరిమితులు ఉన్నాయి. ఈ కారణంగానే కొత్త అంతర్జాతీయ స్థాయి విమానాశ్రయం అవసరం చాలా కాలంగా ఉందని అధికారులు చెబుతున్నారు. భోగాపురం ప్రారంభమైతే ప్రధానంగా అంతర్జాతీయ, దేశీయ విమానాల రాకపోకలు అక్కడికే మారే అవకాశం ఉందని భావిస్తున్నారు.ఇప్పటికే కొన్ని ఎయిర్‌లైన్స్ తమ ప్రయాణికులకు కొత్త విమానాశ్రయానికి సంబంధించిన సమాచారం అందిస్తున్నట్లు తెలుస్తోంది. సింగపూర్ ఎయిర్‌లైన్స్ సహా మరికొన్ని సంస్థలు జూలై నుంచి భోగాపురం నుంచే సేవలు అందించేందుకు సన్నాహాలు చేస్తున్నాయని సమాచారం. దీంతో ప్రయాణికులు కూడా కొత్త ఎయిర్‌పోర్ట్‌కు అలవాటు పడే పరిస్థితి ఏర్పడుతోంది. ఇక ఈ ప్రాజెక్ట్ చుట్టూ మరో రాజకీయ చర్చ కూడా మొదలైంది. ప్రస్తుతం కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఈ ఎయిర్‌పోర్ట్ పనులపై ప్రత్యేక దృష్టి పెట్టారని చెబుతున్నారు. గత రెండేళ్లుగా ఆయన ఈ ప్రాజెక్ట్ పురోగతిని దగ్గరుండి పర్యవేక్షించారని రాజకీయ వర్గాలు అంటున్నాయి. అయితే త్వరలో కేంద్ర కేబినెట్ విస్తరణ జరిగే అవకాశం ఉందన్న వార్తలతో అప్పటికీ ఆయన అదే శాఖలో కొనసాగుతారా లేదా అనే చర్చ మొదలైంది. భోగాపురం విమానాశ్రయం ప్రారంభం ఉత్తరాంధ్ర అభివృద్ధికి కీలక మలుపుగా మారుతుందని స్థానిక ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. పరిశ్రమలు, పర్యాటకం, ఉద్యోగ అవకాశాలు పెరగడంతో పాటు ప్రాంతానికి అంతర్జాతీయ గుర్తింపు కూడా వస్తుందని భావిస్తున్నారు.

# రాజ్యసభ రేసు బీజేపీ నుంచి ఎవరు...

# జనసేన నుంచి ఎవరు...

**విజయవాడ, మే 25, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్‌లో జూన్ 18న జరగబోయే నాలుగు రాజ్యసభ స్థానాల ఎన్నికల వేడి క్లైమాక్స్ దశకు చేరుకుంది. అసెంబ్లీలో ఉన్న సంఖ్యా బలాన్ని బట్టి ఈ నాలుగు స్థానాలు అధికార ఎన్డీఏ కూటమి కైవసం చేసుకోవడం ఖాయం కాగా, బీజేపీకి దక్కే కోటా సీటుపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఇప్పటివరకు ఈ రేసులో ఏపీ బీజేపీ స్థానిక నేతల పేర్లు బలంగా వినిపించినప్పటికీ, తాజా సమీకరణాల ప్రకారం తమిళనాడు మాజీ బీజేపీ అధ్యక్షుడు కె. అన్నామలై పేరు రేసులోకి రావడం సంచలనంగా మారింది.ఢిల్లీ బీజేపీ అధిష్టానం ఈ ఏకైక స్థానం కోసం అన్నామలై, మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి, మరియు ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌ల పేర్లను తీవ్రంగా పరిశీలిస్తున్నట్లు సమాచారం. దక్షిణ భారతదేశంలో బీజేపీని బలోపేతం చేసే వ్యూహంలో భాగంగా మాజీ ఐపీఎస్ అధికారి కె. అన్నామలైను ఆంధ్రప్రదేశ్ కోటా నుండి రాజ్యసభకు పంపేందుకు ఢిల్లీ పెద్దలు మొగ్గు చూపుతున్నట్లు రాజకీయ వర్గాల్లో బలమైన టాక్ నడుస్తోంది.తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల వ్యూహాలు మరియు అక్కడ ప్రాంతీయ పార్టీలైన డీఎంకే, ఏఐఏడీఎంకేలతో పోటీని తట్టుకునేందుకు అన్నామలైకు పార్లమెంట్ వేదికగా ఒక జాతీయ గుర్తింపు ఇవ్వాలని బీజేపీ భావిస్తోంది.ఎన్నికల్లో ఏపీ ఐటీ మంత్రి నారా లోకేష్ కూడా అన్నామలై తరఫున ప్రచారం చేయడంతో, కూటమి భాగస్వామి అయిన తెలుగుదేశం పార్టీ కూడా ఇందుకు అభ్యంతరం చెప్పకపోవచ్చనే విశ్లేషణలు వినపడుతున్నాయి. మరోవైపు ఉమ్మడి రాష్ట్ర చివరి ముఖ్యమంత్రిగా సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి పేరు కూడా గట్టి పోటీ ఇస్తోంది. రాయలసీమ ప్రాంతంలో పట్టున్న సీనియర్ నాయకుడైన కిరణ్ కుమార్ రెడ్డిని రాజ్యసభకు పంపితే అటు ప్రాంతీయ బలాన్ని పెంచడంతో పాటు, పార్లమెంట్‌లో ఒక సీనియర్ వాయిస్‌ను ఉంచవచ్చని అధిష్టానం భావిస్తోంది.వీరిద్దరితో పాటు పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటూ, క్లిష్ట సమయాల్లో కూడా ఏపీలో బీజేపీ కేడర్‌ను నడిపించిన లోకల్ సీనియర్ లీడర్ పీవీఎన్ మాధవ్ పేరు కూడా పరిశీలనలో ఉంది. జూన్ 1న అధికారికంగా నోటిఫికేషన్ విడుదల కానుండటంతో, ఈ ముగ్గురిలో అధిష్టానం ఎవరి వైపు మొగ్గు చూపుతుందనేది మరికొద్ది రోజుల్లోనే తేలనుంది. కూటమితో సఖ్యతగా ఉండే నేతకే అవకాశం ఇవ్వాలని అధిష్టానం భావిస్తున్నట్లు సమాచారం.

**జనసేన కోటాలో**

ఆంధ్రప్రదేశ్‌లో జూన్ 18న జరగబోయే రాజ్యసభ ఎన్నికలలో జనసేన పార్టీకి దక్కే ఒకే ఒక్క స్థానంపై పవన్ కళ్యాణ్ పక్కా వ్యూహంతో ఉన్నట్లు తెలుస్తోంది. గతంలో ఇతర పార్టీలు కార్పొరేట్ శక్తులకు పెద్దల సభ సీట్లు ఇచ్చినట్లు కాకుండా, ఈసారి కేవలం జనసేన సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్న నేతకే అవకాశం ఇవ్వాలని డిమాండ్ వినిపిస్తోంది. ఈ రేసులో మొదటి నుండి పవన్ కళ్యాణ్‌కుఅన్ని విధాలా అండగా నిలిచిన ప్రముఖ పారిశ్రామికవేత్త, జనసేన నేత లింగమనేని రమేష్ పేరు దాదాపు ఖరారైనట్లు పార్టీ వర్గాల్లో బలమైన టాక్ నడుస్తోంది.పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు వెన్నుదన్నుగా నిలిచిన రమేష్‌ను పెద్దల సభకు పంపడం ద్వారా పవన్ కళ్యాణ్ ఒక బలమైన సందేశాన్ని ఇవ్వాలని చూస్తున్నారు. లింగమనేని రమేష్‌తో పాటు పార్టీ కోసం క్షేత్రస్థాయిలో కష్టపడిన కాపు సామాజిక వర్గానికి చెందిన మరికొందరు సీనియర్ లీడర్ల పేర్లను కూడా పవన్ కళ్యాణ్ పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఇందులో భాగంగా ఉమ్మడి గోదావరి జిల్లాకు చెందిన సీనియర్ నేత, మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు పేరు కూడా పరిశీలనలో ఉంది.అసెంబ్లీ ఎన్నికల్లో సీటు త్యాగం చేసిన నాయకులకు లేదా పార్టీ వాయిస్‌ను ఢిల్లీ స్థాయిలో హిందీ, ఇంగ్లీష్ భాషల్లో పవర్‌ఫుల్‌గా వినిపించగల జనసేన ముఖ్య నేతలకు ఈ ఛాన్స్ ఇస్తే బాగుంటుందని అంతర్గత చర్చలు జరుగుతున్నాయి. ఇప్పటివరకు లోక్‌సభ మరియు రాజ్యసభ రెండింటిలోనూ జనసేనకు అధికారిక ప్రాతినిధ్యం లేదు.ఈ ఎన్నికతో తొలిసారిగా రాజ్యసభలో జనసేన జెండా ఎగరబోతుండటంతో, పవన్ కళ్యాణ్ ఎంపిక చేసే అభ్యర్థిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. కేవలం జనసేన పార్టీ ఐడెంటిటీని, రాష్ట్ర హక్కులను ఢిల్లీలో గట్టిగా వినిపించే పక్కా జనసేన వాదికే ఈ సీటు దక్కుతుందని పార్టీ శ్రేణులు నమ్ముతున్నాయి.

# ఉండవల్లిలో కార్చిచ్చు కుట్ర..? అమరావతిలో మరో రచ్చ!



**హైదరాబాద్ పెన్ పవర్:** రాజధాని అమరావతి పరిధిలోని ఉండవిల్లి కొండపై ఆదివారం సాయంత్రం చెలరేగిన మంటలు తీవ్ర ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నివాసానికి సమీపంలో ఆకస్మాత్తుగా పెద్ద ఎత్తున మంటలు వ్యాపించడంపై అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం సాయంత్రం అనూహ్యంగా కొండపై మంటలు వ్యాపించడంతో స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఘటన ప్రమాదవశాత్తూ చోటుచేసుకుందా? లేక ఎవరైనా ఉద్దేశపూర్వకంగా మంటలు అంటించారా? అన్న కోణంలో ప్రభుత్వం విచారణ చేయిస్తోంది.

రాజధాని పరిధిలో తరచూ ఇలాంటి అనూహ్య ఘటనలు జరుగుతుండటం రాజకీయంగా చర్చనీయాంశం అవుతోందని అంటున్నారు. ఉండవిల్లి కొండపై గతంలోనూ మంటలు వ్యాపించిన ఘటనలు ఉన్నాయి. దీంతో ఆదివారం సాయంత్రం కూడా ప్రమాదవశాత్తూ మంటలు చెలరేగాయనే ఎక్కువ మంది అభిప్రాయపడుతున్నారు. అయితే గతంలో రాజధానిలో పైపులు తగలబడిపోవడం, అరటి తోటలకు నిప్పు పెట్టడం వంటి ఘటనల నేపథ్యంలో ఉండవిల్లి కొండపైనా అటువంటి చర్యలకు ఎవరైనా పాల్పడ్డారా? అని అనుమానం వ్యక్తం చేస్తున్నారు.ప్రధానంగా రాజధాని పనులు జరుగుతున్న వేళ ఇలాంటి ప్రమాదం జరగడంపై అధికార పార్టీ అనుమానాలు వ్యక్తం చేస్తోందని అంటున్నారు. ఆదివారం సాయంత్రం ఒక్కసారిగా మంటలు వ్యాపించి కొండంతా నిప్పులు ఎగజిమ్మడం చర్చనీయాంశంగా మారింది. ఒక్కసారిగా మంటలు భారీగా విస్తరించడంపైనా సందేహాలు వ్యక్తం చేస్తున్నారని చెబుతున్నారు. అయితే కొండపై ఆకులు, చెట్లు ఎండిపోవడంతో మంటలు త్వరగా విస్తరించాయని అధికారులు అంచనా వేస్తున్నారు. ఎవరైనా పొరపాటున సిగరెట్, బీడీ వంటివి కాల్చే విసిరేయడం వల్ల కూడా ఇలాంటి ప్రమాదం జరిగి ఉండొచ్చునని అంటున్నారు.

ఇదే సమయంలో గంజాయి బ్యాచ్ ఆగడాలపైనా అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మొత్తానికి ఒకేసారి భారీ ఎత్తున మంటలు ఎగిసిపడటం తీవ్ర సంచలనంగా మారింది. రాజధాని పరిణామాల నేపథ్యంలో ఈ ప్రమాదంపై ప్రభుత్వం ఆఘమేఘాలపై స్పందించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా వెంటనే రంగంలోకి దిగి అగ్నిమాపక అధికారులను ఉరుకులు పరుగులు తీయించారు. అదే సమయంలో కాస్త వర్షం పడటం వల్ల పెద్ద ప్రమాదం తప్పిందని అంటున్నారు. ఏదిఏమైనా రాజధానిలో చెలరేగిన మంటలు మరోసారి హాట్ టాపిక్ అవుతున్నాయి.

# డివిజన్లు పెరిగిన తర్వాతే జీవీఎంసీ ఎన్నికలు

**విశాఖపట్టణం, మే 25, పెన్ పవర్:**
మహా విశాఖ నగర పాలక సంస్థ జీవీఎంసీ పాలక వర్గం మార్చి 17తో పదవీ విరమణ చేసింది. దాంతో అంతా మాజీలు అయ్యారు. కొత్తగా ఎన్నికలు నిర్వహిసే మరోసారి కార్పోరేటర్ అనిపించుకోవాలని అంతా ఆశగా ఎదురుచూస్తున్నారు. పదవి పోయి అపుడే రెండు నెలలు పై దాటింది. ఇలా మాజీ కార్పోరేటర్లు ఉంటే ఆశావహులు కూడా అనేక మంది రేసులోకి వస్తున్నారు. అందరి ఆలోచనలు ఎన్నికల మీదనే ఉన్నాయి. కూటమి ప్రభుత్వం సెప్టెంబర్ లో ఎన్నికలు నిర్వహిస్తుంది అన్న వార్తలతో అంతా వేచి చూస్తున్న నేపథ్యం ఉంది. అయితే జీవీఎంసీ ఎన్నికలు వాయిదా పడతాయని తాజాగా వస్తున్న వార్తలు అయితే ఆశావహులలో ఆందోళన కలిగిస్తున్నాయి.ఎందుకు జీవీఎంసీ ఎన్నికలు వాయిదా పడతాయి అంటే వార్డుల సంఖ్యను పెంచాలన్న డిమాండ్ వల్లనే అని అంటున్నారు. జీవీఎంసీకి 98 వార్డులు ప్రస్తుతం ఉన్నాయి. అయితే ప్రతీ పదిహేను వేల మందికి ఒక డివిజన్ అన్న విధానం మేరకు కార్పోరేషన్ వర్డులు విభజించాలని ప్రభుత్వం సూచించిన నేపథ్యంలో జీవీఎంసీ అధికారులు కసరత్తు చేసి 120 దాకా వార్డులను పెంచారు. ఆ ముసాయిదాను ప్రభుత్వానికి పంపించారు కూడా. అయితే అలా కాదు వార్డులను ఏకంగా 150 దాకా పెంచాలని స్థానిక ప్రజా ప్రతినిధుల నుంచి ఒత్తిడి వస్తోంది అని తెలుస్తోంది.అయితే మరో ముప్పై వార్డులు పెంచాలీ అంటే జీవీఎంసీకి పక్కన ఉన్న అరవై దాకా ఉన్న పంచాయతీలను జీవీఎంసీలో విలీనం చేసుకోవాల్సి ఉంటుంది. అలా చేయడం వల్ల వార్డుల సంఖ్య బాగా పెరుగుతుంది. పెందుర్తి, ఆనందపురం, భీమునిపట్నం, పద్మనాభం మండలాలను జీవీఎంసీలో విలీనం చేయాలని డిమాండ్ అయితే ఉంది. వాటికి ఆయన పంచాయతీలలో కూడా సుముఖత ఉంది అని అంటున్నారు. పెద్ద కసరత్తు గానే : అయితే జీవీఎంసీలో ఈ వార్డుల విభజన అన్నది పెద్ద కసరత్తు గానే చూస్తున్నారు. ఇదంతా అయ్యేసరికి కనీసంగా ఆరు నుంచి ఎనిమిది నెలల సమయం పడుతుందని అంటున్నారు. దాంతో సెప్టెంబర్ నెలలో ఎన్నికలు జీవీఎంసీకి ఉండే చాన్స్ లేదని అంటున్నారు. ఇక వార్డుల సంఖ్య పెరిగితే కూటమిలోని మూడు పార్టీల ఆశావహులకు పోటీ చేసేందుకు వీలు కలుగుతుంది. అదే సమయంలో పరిశ్రమలు అభివృద్ధి అంతా రూరల్ సెక్టార్ వైపుగానే ఉంది. అందువల్ల అక్కడ పంచాయతీలను జీవీఎంసీలో చేర్చితే అర్బన్ లుక్ వస్తుందని అభివృద్ధి కూడా వేగవంతం అవుతుందని, అనుమతులకు కూడా సులువుగా ఉంటుందని భావిస్తున్నారు.ఇదిలా ఉంటే విశాఖ ఉత్తర నియోజకవర్గానికి చెందిన బీజేపీ ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు కూడా జీవీఎంసీ వార్డులను 150 దాకా పెంచాలని కోరుతున్నారు. ఈ మేరకు ఆయన మున్సిపల్ మంత్రి నారాయణను కలిసి వినతి చేశారు. కూటమి ప్రభుత్వానికి ఇప్పటికే ఎమ్మెల్యేలు కూడా దీని మీద కోరారని అంటున్నారు. ప్రభుత్వ పెద్దలు కూడా జీవీఎంసీ విస్తరణకు అంగీకరించారని చెబుతున్నారు. దాంతో జీవీఎంసీ వార్డులు బాగా పెరుగుతాయని చెబుతున్నారు. అదే కనుక జరిగితే మాత్రం ఎన్నికలు వాయిదా పడడం ఖాయంగా కనిపిస్తోంది. దాంతో రాష్ట్రంలో మిగిలిన కార్పోరేషన్లు మున్సిపాలిటీలతో పాటుగా జీవీఎంసీ ఎన్నికలు ఉండవన్న చర్చ సాగుతోంది. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

# రాజ్యసభ రేసు టీడీపీ నుంచి బరిలో ఐదుగురు



**కర్నూలు, మే 25, పెన్ పవర్:**
ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఇప్పుడు రాజ్యసభ ఎన్నికల చర్చ వేడెక్కుతోంది. మరో నెల రోజుల్లో రాష్ట్రానికి చెందిన నాలుగు రాజ్యసభ స్థానాలు ఖాళీ కానుండటంతో అధికార కూటమిలో ఆసక్తికరమైన రాజకీయ సమీకరణాలు కనిపిస్తున్నాయి. తెలుగుదేశం పార్టీ , జనసేన, భారతీయ జనతా పార్టీ మధ్య స్థానాల పంపకం ఎలా ఉండబోతుందనే అంశంపై రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చ సాగుతోంది. అదే సమయంలో ఈ స్థానాల కోసం పలువురు నేతలు, వ్యాపారవేత్తలు, పార్టీకి సన్నిహితులు ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు తెలుస్తోంది.ప్రస్తుతం వినిపిస్తున్న సమాచారం ప్రకారం నాలుగు స్థానాల్లో రెండు టీడీపీకి, ఒక్కో స్థానం జనసేన, బీజేపీకి కేటాయించే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. అసెంబ్లీలో బీజేపీకి పెద్ద సంఖ్యలో ఎమ్మెల్యేలు లేకపోయినా, కేంద్రంలోని ఎన్డీఏ లో కీలక భాగస్వామి కావడంతో ఒక రాజ్యసభ సీటు ఇవ్వాల్సిన పరిస్థితి ఉందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. అయితే గతంలో విజయసాయి రెడ్డి రాజీనామాతో ఖాళీ అయిన స్థానాన్ని బీజేపీకి కేటాయించిన నేపథ్యంలో ఈసారి మూడు స్థానాలు టీడీపీకి, ఒకటి జనసేనకు ఇవ్వొచ్చనే ప్రచారం కూడా సాగుతోంది.బీజేపీ అధిష్ఠానం రాజ్యసభలో తమ బలం పెంచుకోవడంపై ప్రత్యేక దృష్టి పెట్టిన పరిస్థితిలో ఒక్క సీటు కూడా ఇవ్వకుండా ఉండటాన్ని ఆ పార్టీ అంగీకరిస్తుందా అన్నది సందేహంగా మారింది. ఒకవేళ బీజేపీకి స్థానం దక్కితే రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ పేరు ముందంజలో ఉందని అంటున్నారు. లేదంటే ఇతర రాష్ట్రాల నాయకత్వం సూచించిన అభ్యర్థికి అవకాశం వెళ్లే అవకాశమూ ఉందని ప్రచారం జరుగుతోంది.జనసేన విషయానికి వస్తే, ఆ పార్టీకి కేటాయించే అవకాశం ఉన్న ఒకే ఒక్క స్థానానికి గట్టి పోటీ నెలకొంది. వ్యాపారవేత్త లింగమనేని రమేశ్ పేరు బలంగా వినిపిస్తోంది. ఆయనకు అవకాశం లభిస్తే కొన్ని సామాజిక వర్గాల సమీకరణాలపై ప్రభావం పడొచ్చని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. అదే సమయంలో టీడీపీలో ఆశలు పెట్టుకున్న కొందరు నేతలకు నిరాశ ఎదురయ్యే అవకాశం ఉందనే చర్చ కూడా సాగుతోంది.టీడీపీలో కూడా రాజ్యసభ టికెట్ కోసం పెద్ద ఎత్తున లాబీయింగ్ జరుగుతున్నట్లు తెలుస్తోంది. లోకేశ్ కు సన్నిహితుడిగా పేరున్న కిలారు రాజేశ్ భాష్యం విద్యాసంస్థల అధినేత భాష్యం రామకృష్ణ మాజీ ఎంపీ గల్లా జయదేవ్, మాజీ రాజ్యసభ సభ్యుడు కంభంపాటి రామ్మోహన్ రావు పేర్లు వినిపిస్తున్నాయి. అయితే వీరిలో చాలామంది ఒకే సామాజిక వర్గానికి చెందినవారు కావడంతో అందరికీ అవకాశం దక్కే పరిస్థితి కనిపించడం లేదు.ఇక ఎస్సీ, బీసీ సామాజిక వర్గాలకు ప్రాధాన్యం ఇవ్వాలనే ఆలోచన కూడా టీడీపీ అధిష్ఠానంలో ఉందని చెబుతున్నారు. వర్ల రామయ్య, అయ్యన్నపాత్రుడు కుమారుడు విజయ్ పేర్లు కూడా చర్చలో ఉన్నాయి. ప్రాంతీయ సమతూకం దృష్ట్యా రాయలసీమ

నాయకత్వానికి కూడా అవకాశం ఇవ్వొచ్చనే ప్రచారం జరుగుతోంది. దీంతో రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి పేరు కూడా వినిపిస్తోంది. మొత్తంగా చూస్తే రాజ్యసభ ఎన్నికలు అధికార కూటమిలో రాజకీయ ఉత్కంఠను మరింత పెంచుతున్నాయి.

## కేఎల్ రాహుల్ అద్భుతమైన ఆటగాడు.. ఐపీఎల్ ట్రోఫీకి అతడు అర్హుడు: అంబటి రాయుడు!

**ఈ సీజన్‌లో రాహుల్ 593 పరుగులు**

**నరైన్ బౌలింగ్‌ను సమర్థంగా ఎదుర్కొన్న రాహుల్**

**రాహుల్‌కు ట్రోఫీ అందించాలన్న మాజీ క్రికెటర్**

**ఢిల్లీ జట్టు ప్రదర్శనపై రాయుడు అసంతృప్తి**



ఢిల్లీ క్యాపిటల్స్ వికెట్ కీపర్ బ్యాటర్ కేఎల్ రాహుల్‌పై భారత మాజీ క్రికెటర్ అంబటి రాయుడు ప్రశంసల వర్షం కురిపించాడు. ఐపీఎల్‌లో రాహుల్ ఏ జట్టుకు ఆడినా అద్భుతమైన ప్రదర్శన ఇచ్చాడని కొనియాడాడు. ఈ సీజన్‌లో అద్భుతంగా రాణించిన రాహుల్.. ఐపీఎల్ ట్రోఫీ గెలవడానికి పూర్తి అర్హుడని అభిప్రాయపడ్డాడు.

### ఢిల్లీ టీమ్‌లో అదరగొట్టాడు

ఐపీఎల్ 2026 సీజన్‌లో కేఎల్ రాహుల్ బ్యాట్‌తో దుమ్మురేపాడు. ఈ సీజన్‌లో ఆడిన 14 మ్యాచ్‌ల్లో 174.41 స్ట్రైక్ రేట్‌తో ఏకంగా 593 పరుగులు చేశాడు. ఇందులో కోల్‌కతా నైట్ రైడర్స్‌తో ఈడెన్ గార్డెన్స్‌లో జరిగిన మ్యాచ్‌లో కేవలం 30 బంతుల్లోనే 60 పరుగులు చేసి జట్టుకు అండగా నిలిచాడు. అయితే రాహుల్ ఇంత బాగా రాణించినా, ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు పాయింట్ల పట్టికలో ఆరో స్థానంతోనే సరిపెట్టుకుంది.

### సునీల్ నరైన్‌ను చితక్కొట్టాడు

కోల్‌కతా స్పిన్నర్ సునీల్ నరైన్ బౌలింగ్‌ను ఈ సీజన్‌లో రాహుల్ ఎదుర్కొన్నంత ధైర్యంగా ఎవరూ ఎదుర్కోలేదని రాయుడు అన్నాడు. నరైన్ బౌలింగ్‌లో రాహుల్ కొట్టిన స్ట్రెయిట్ షాట్లు ఈ సీజన్‌లోనే అత్యుత్తమమైనవని చెప్పాడు. ఐపీఎల్‌లో హేజిల్‌వుడ్, నరైన్ లాంటి పెద్ద పెద్ద బౌలర్లను టార్గెట్ చేయడం రాహుల్‌కు అలవాటని, ఢిల్లీ మేనేజ్‌మెంట్ అతడికి ఒక విన్నింగ్ టీమ్‌ను అందించి ట్రోఫీ గెలిపించాలని కోరాడు.

### మిడిల్ ఓవర్లలో విధ్వంసం

ముంబై ఇండియన్స్ మాజీ హెడ్ కోచ్ మార్క్ బౌచర్ కూడా రాహుల్ బ్యాటింగ్‌ను మెచ్చుకున్నాడు. కోల్‌కతా స్పిన్ ద్వయం నరైన్, వరుణ్ చక్రవర్తిలను మిడిల్ ఓవర్లలో రాహుల్ సమర్థంగా ఎదుర్కొని ఢిల్లీకి మంచి ఊపునిచ్చాడన్నాడు. పవర్‌ప్లే తర్వాత మిగతా జట్లను వణికించిన కోల్‌కతా స్పిన్నర్లపై రాహుల్ ఎదురుదాడికి దిగి వారి ప్రభావాన్ని తగ్గించాడని విశ్లేషించాడు.

### ఢిల్లీ జట్టుపై రాయుడు అసంతృప్తి

ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు ప్లేఆఫ్స్‌కు చేరకపోవడంపై రాయుడు అసంతృప్తి వ్యక్తం చేశాడు. మిచెల్ స్టార్క్, లుంగి ఎంగిడి, కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్ లాంటి అనుభవజ్ఞులైన బౌలర్లు, డేవిడ్ మిల్లర్, కేఎల్ రాహుల్ లాంటి మ్యాచ్ విన్నర్లు ఉన్న ఢిల్లీ జట్టు టాప్-2లో ఉండాల్సిందని అభిప్రాయపడ్డాడు. టీమ్‌లో మంచి ఆటగాళ్లు ఉన్నా సరైన నిర్ణయాలు తీసుకోకపోవడం వల్లే వెనుకబడిపోతోందని ఇప్పటికైనా లోపాలను సరిదిద్దుకోవాలని సూచించాడు.

## పీటర్సన్ ఛాలెంజ్‌లో వైభవ్ విధ్వంసం.. 25 బంతుల్లోనే సెంచరీ.. టీ20ల్లో 200 పరుగులే లక్ష్యమన్న యువ సంచలనం!

**కెవిన్ పీటర్సన్ ఛాలెంజ్‌లో వైభవ్ సూర్యవంశీ అద్భుత ప్రదర్శన**

**50 బంతుల్లో 100 పరుగులు చేయాల్సి ఉండగా 25 బంతుల్లోనే పూర్తి**

**శ్రేయస్ అయ్యర్ 22 బంతుల సెంచరీ రికార్డును త్రుటిలో చేజార్చుకున్న యువ సంచలనం**

**టీ20ల్లో 200 పరుగులు చేసి క్రిస్ గేల్ రికార్డును బద్దలు కొట్టడమే తన లక్ష్యమని వెల్లడి**

**హైదరాబాద్ పెన్ పవర్:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2026లో రాజస్థాన్ రాయల్స్ తరపున ఆడుతున్న యువ సంచలనం, 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ తన ప్రతిభతో మరోసారి అందరి దృష్టిని ఆకర్షించాడు. ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ కెవిన్ పీటర్సన్ నిర్వహిస్తున్న యూట్యూబ్ ఛానెల్ షోలో పాల్గొన్న వైభవ్, విధ్వంసకర బ్యాటింగ్‌తో అదరగొట్టాడు. ఈ షోలో పీటర్సన్ విసిరిన సవాల్‌ను స్వీకరించి, కేవలం 25 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసి అందరినీ ఆశ్చర్యపరిచాడు. ఈ ఎపిసోడ్ చిత్రీకరణ సందర్భంగా పీటర్సన్ '50 బంతుల్లో 100 పరుగులు చేయాలి' అని వైభవ్‌కు ఒక ఛాలెంజ్ ఇచ్చాడు. అయితే, ఊహించని వేగంతో స్పందించిన ఈ యువ కెరటం, పార్కు నలువైపులా సిక్సర్లు బాదుతూ కేవలం 25 బంతుల్లోనే ఆ లక్ష్యాన్ని అందుకున్నాడు. రాజస్థాన్ రాయల్స్ జట్టు ఐపీఎల్ 2026 ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించిన నాలుగో జట్టుగా నిలిచిన వెంటనే, పీటర్సన్ ఈ వీడియోను తన యూట్యూబ్ ఛానెల్‌లో ప్రసారం చేయడం విశేషం.




### శ్రేయస్ అయ్యర్ రికార్డ్ త్రుటిలో మిస్

అద్భుతమైన ప్రతిభ కనబరిచినప్పటికీ, వైభవ్ సూర్యవంశీ ఈ షోలో వేగవంతమైన సెంచరీ రికార్డును త్రుటిలో చేజార్చుకున్నాడు. గతంలో ఇదే కార్యక్రమానికి హాజరైన పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్, ఇలాంటి ఛాలెంజ్‌లోనే కేవలం 22 బంతుల్లో సెంచరీ సాధించి రికార్డు సృష్టించాడు. వైభవ్ కేవలం 3 బంతుల తేడాతో ఈ రికార్డును అందుకోలేకపోయాడు. షో ప్రారంభంలో అయ్యర్ రికార్డును బద్దలు కొడతానని వైభవ్ ధీమా వ్యక్తం చేసినప్పటికీ, చివరికి రెండో స్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. పీటర్సన్ షోలో వేగవంతమైన సెంచరీల జాబితాలో శ్రేయస్ అయ్యర్ (22 బంతులు) అగ్రస్థానంలో ఉండగా, వైభవ్ సూర్యవంశీ (25 బంతులు) రెండో స్థానంలో నిలిచాడు. వీరి తర్వాత వెస్టిండీస్ ఆటగాడు నికోలస్ పూరన్ (28 బంతులు), ఏబీ డివిలియర్స్ (30 బంతులు) ఉన్నారు. వైభవ్ సహచర ఆటగాడు యశస్వి జైస్వాల్ ఇదే ఛాలెంజ్‌లో సెంచరీ చేయడానికి 47 బంతులు తీసుకున్నాడు.

### టీ20ల్లో 200 పరుగులే లక్ష్యం

ఈ కార్యక్రమంలో వైభవ్ తన భవిష్యత్ లక్ష్యాలను కూడా పంచుకున్నాడు. టీ20 ఫార్మాట్‌లో డబుల్ సెంచరీ సాధించాలన్నది తన ఆశయమని స్పష్టం చేశాడు. ప్రస్తుతం టీ20ల్లో అత్యధిక వ్యక్తిగత స్కోరు రికార్డు క్రిస్ గేల్ పేరిట ఉంది. ఐపీఎల్ 2013 సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరపున గేల్ 175 పరుగులు సాధించాడు."నేను టీ20ల్లో 200 పరుగులు చేయాలనుకుంటున్నాను" అని వైభవ్ పీటర్సన్‌తో అన్నాడు. దీనికి పీటర్సన్ "క్రిస్ గేల్ 175 పరుగులు చేశాడు కదా" అని గుర్తుచేయగా, "అవును, నేను అతని రికార్డును బద్దలుకొట్టి 200 స్కోర్ చేయాలనుకుంటున్నాను. ఏ గేమ్‌లోనైనా పూర్తి 20 ఓవర్లు బ్యాటింగ్ చేసే అవకాశం వస్తే, నేను ఆ రికార్డును కచ్చితంగా బ్రేక్ చేస్తాను" అని వైభవ్ ధీమా వ్యక్తం చేశాడు. అతని ఆత్మవిశ్వాసం, ప్రతిభ చూసి క్రీడా విశ్లేషకులు ప్రశంసలు కురిపిస్తున్నారు.

**ప్రగ్యా నాగ్రా అద్భుతమైన రాయల్ బ్లూ గ్లామ్ ఫోటోషూట్‌లో తలపడింది**



## ఇప్పుడు టెంపర్ వస్తే రూ.1000 కోట్లు సాధిస్తుందా? సాధ్యమేనా?

యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ కెరీర్ ను మలుపు తిప్పిన సినిమాల్లో టెంపర్ కచ్చితంగా ముందు వరుసలో ఉంటుంది. 2015లో విడుదలైన ఆ సినిమా తారక్ లోని నటుడిని మరోస్థాయికి తీసుకెళ్లిందనే అభిప్రాయం అభిమానుల్లో ఇప్పటికీ ఉంది. తాజాగా నిర్మాత నిర్మాత బండ్ల గణేష్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారాయి. ఇప్పుడు టెంపర్ తీస్తే రూ.1000 కోట్లు వచ్చేవంటూ ఆయన చేసిన కామెంట్స్ పై నెట్టింట చర్చ మొదలైంది.నటుడు రాజా రవీంద్రతో బండ్ల గణేష్ పలు ఆసక్తికర విషయాలు వెల్లడించారు. బాద్ షా తర్వాత తారక్ కు వరుసగా ఫ్లాపులు వచ్చాయని, రామయ్య వస్తావయ్యా, రభస ఆశించిన స్థాయిలో ఆడలేదని గుర్తు చేశారు. అలాంటి సమయంలో వక్కంతం వంశీ చెప్పిన కథ తనకు బాగా నచ్చిందని, ఆ స్టోరీ దర్శకుడు పూరీ జగన్నాథ్ దగ్గరకు తీసుకెళ్లినట్లు చెప్పారు. కథ విన్న వెంటనే 'ఇది నీకు మరో 'గబ్బర్ సింగ్' అవుతుంది' అని పూరీ చెప్పారని బండ్ల గణేశ్ వెల్లడించారు.అయితే అసలు ప్రశ్న మాత్రం ఒక్కటే.. నిజంగానే ఇప్పుడు టెంపర్ విడుదలైతే రూ.1000 కోట్లు సాధించేదా? సినీ ఎక్స్పర్ట్స్ అభిప్రాయం ప్రకారం దీనికి కచ్చితమైన సమాధానం చెప్పడం కష్టం. ఎందుకంటే 2015లోని మార్కెట్ పరిస్థితులకు ఇప్పటి పరిస్థితులు పూర్తిగా భిన్నంగా ఉన్నాయి. అప్పట్లో పాన్ ఇండియా మార్కెట్ ఈ స్థాయిలో లేదు. ఓటీటీ ప్రభావం కూడా తక్కువే. టికెట్ ధరలు, థియేటర్ కలెక్షన్లు, ఓవర్సీస్ మార్కెట్, డిజిటల్ రైట్స్.. అన్నీ ఇప్పుడు భారీగా పెరిగాయి.అదే సమయంలో ప్రస్తుతం తారక్ మార్కెట్ విపరీతంగా పెరిగింది. ఆర్ఆర్ఆర్ తర్వాత ఆయనకు పాన్ ఇండియా రేంజ్ గుర్తింపు వచ్చింది. హిందీ మార్కెట్ లో కూడా మంచి ఫాలోయింగ్ ఏర్పడింది. అందుకే అభిమానులు



ఇప్పటి తారక్ తో అదే స్థాయి కంటెంట్ వస్తే భారీ వసూళ్లు సాధించే అవకాశం ఉండేదేమోనని అభిప్రాయపడుతున్నారు. అయితే రూ.1000 కోట్లు అంటే మాత్రం చాలా పెద్ద టార్గెట్ అని మరికొందరు అంటున్నారు.టెంపర్ కథ కూడా ప్రేక్షకులకు మంచిగా కనెక్ట్ అయింది. అవినీతిపరుడైన పోలీస్ అధికారి దయా జీవితంలో జరిగిన సంఘటనలు అతడిని ఎలా మార్చాయనే అంశాన్ని దర్శకుడు చూపించారు. ముఖ్యంగా క్లైమాక్స్ కోర్టు సీన్ లో తారక్ యాక్టింగ్ కు ప్రేక్షకులు ఫిదా అయ్యారు. ఆ సన్నివేశం ఇప్పటికీ తెలుగు సినీ అభిమానులు గుర్తు చేసుకునే క్లాసిక్ మోమెంట్ గా నిలిచింది.సినిమాలో కాజల్ అగర్వాల్ హీరోయిన్ గా నటించగా, ప్రకాష్ రాజ్ విలన్ పాత్రలో ఆకట్టుకున్నారు. పూరీ జగన్నాథ్ మార్క్ డైలాగ్స్, యాక్షన్ ఎలివేషన్స్, తారక్ ఎనర్జీ కలిసి సినిమాను బ్లాక్ బస్టర్ గా నిలిపాయి. అప్పట్లో ఆ చిత్రం తారక్ కెరీర్ కు పెద్ద బూస్ట్ ఇచ్చింది. ఆ తర్వాత ఆయన వరుస విజయాలతో స్టార్ హీరోగా మరింత ఎదిగిపోయారు. ఏదేమైనా బండ్ల గణేష్ చేసిన రూ.1000 కోట్ల కామెంట్ కాస్త అతిశయోక్తిగా అనిపించినా.. టెంపర్ తారక్ కెరీర్ లో స్పెషల్ మూవీ అని చెప్పడంలో డౌట్ అక్కర్లేదు.



**మృణాల్ ఠాకూర్ బోల్డ్ స్లిప్డ్ లుక్‌లో స్టన్స్, అభిమానులు ఆమెను ఫ్యాషన్ క్వీన్ అని పిలుస్తారు**

Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publishers, Flat No : 504, Bharat Towers, 5th Lane Dwarakanagar, Visakhapatnam, Andhra Pradesh - 530016, And Published At 1-17-1, Badeti Ramana Street, Near Mla House, 30th Word, Thadepalligudem , Editor Gantyada Apparao. PRGI Registration No. "APTEL/25/A2834, E-Mail : Editorpenpower@Gmail.Com, Mobile: 9059465965